సమావేశము - V
వాల్యూము - I
నెం. 1

వెల : రూ. 9-00
30 ఆగస్టు, 2016
మంగళవారం,
(శక సం. 1938,
భాద్రపదం - 8)

# తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

## అధికార నివేదిక

విషయ సూచిక


1. సభాకార్యక్రమము ... 1
2. సభా సమక్షంలో ఉంచిన పత్రాలు ... 1
3. ప్రభుత్వ తీర్మానము : ... 1

"పార్లమెంటు ఉభయ సభలు ఆమోదించిన విధంగా, 2014, రాజ్యాంగపు (నూట ఇరవై రెండవ సవరణ) బిల్లు ద్వారా భారత రాజ్యాంగానికి చేయాలని ప్రతిపాదించిన 368వ పరిచ్ఛేదపు (2) వ ఖండానికి గల మినహాయింపు నిబంధనలోని (బి) మరియు (సి) ఖండాల పరిధిలోకి వస్తున్న సవరణలకు ఈ సభ ఆమోదం తెలుపుతున్నది". (ఆమోదించబడినది)

4. ప్రభుత్వ బిల్లులు : ... 12

1. 2016, తెలంగాణ పన్ను విధించు శాసనముల (స్పష్టీకరణ మరియు ముందస్తు రూలింగులకై రాష్ట్ర స్థాయి ప్రాధికారమును ఏర్పాటు చేయుటకై వీలు కల్పించు) (సవరణ) బిల్లు
2. 2016, హైదరాబాదు (మహానగర ప్రాంత) పోలీసు (సవరణ) బిల్లు
3. 2016, తెలంగాణ ధార్మిక మరియు హిందూ మత సంస్థల మరియు ధర్మాదాయముల (సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడి మరియు ఆమోదించబడినవి)

# తెలంగాణ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ ఎస్. మధుసూధనాచారి |
| ఉప సభాపతి | : | శ్రీమతి పద్మా దేవేందర్ రెడ్డి |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శి | : | డా. వి. నరసింహాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.బి. జయచందర్ |
| | | శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్ |
| | | శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి |
| | | శ్రీమతి వి. ఎస్. ప్రసన్న కుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ పి. శ్రీనివాస్ |

# తెలంగాణ శాసన సభ చర్చలు

## అధికార నివేదిక

## (ఐదవ సమావేశము – మొదటి రోజు)

## మంగళవారం, ఆగస్టు 30, 2016

(సభ ఉ. గం. 11.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

### సభాకార్యక్రమము

(At the commencement of the House, the Indian National Song was played and the entire House stood in its honour)

(Sri K. Ramakrishna Reddi, Advocate General was also present in the House)

### సభా సమక్షంలో ఉంచిన పత్రాలు

MR. SPEAKER: The Papers to be laid on the Table are deemed to have been laid on the Table of the House.

1. A copy of the Telangana Taxing Statutes (Providing for Constitution of State Level Authority for Clarification and Advance Rulings) (Amendment) Ordinance, 2016 (Telangana Ordinance No.2 of 2016), as required under Article 213 (2) of the Constitution of India.

2. A copy of the Telangana Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Ordinance, 2016 (Telangana Ordinance No.3 of 2016), as required under Article 213 (2) of the Constitution of India.

3. A copy of the Cyberabad (Metropolitan Area) Police (Amendment) Ordinance, 2016 (Telangana Ordinance No.4 of 2016), as required under Article 213 (2) of the Constitution of India.

4. A copy in each of the following as required under Rule 363 (1) of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly:

(i) Letter No.1/6/(15)/2014/L-1, dated the 11th August, 2016 from the Secretary-General, Lok Sabha,

(ii) The Constitution (One Hundred and Twenty-Second Amendment) Bill, 2014 (Bill No.192 of 2014) as introduced in Lok Sabha on 19-12-2014

And

(iii) The Constitution (One Hundred and Twenty Second Amendment) Bill, 2014 (Bill No.192-F of 2014) as passed by both the Houses of Parliament.

### ప్రభుత్వ తీర్మానము

**"పార్లమెంటు ఉభయ సభలు ఆమోదించిన విధంగా, 2014, రాజ్యాంగపు (నూట ఇరవై రెండవ సవరణ) బిల్లు ద్వారా భారత రాజ్యాంగానికి చేయాలని ప్రతిపాదించిన 368వ పరిచ్ఛేదపు (2) వ ఖండానికి గల మినహాయింపు నిబంధనలోని (బి) మరియు (సి) ఖండాల పరిధిలోకి వస్తున్న సవరణలకు ఈ సభ ఆమోదం తెలుపుతున్నది"**

**(ఆమోదించబడినది)**

MR. SPEAKER: Now, I request the Hon'ble Chief Minister to move the Government Resolution.

(Interruptions from Sri T. Jeevan Reddy, Dr. G. Chinna Reddy, Smt. D.K. Aruna and Sri A. Revanth Reddy)

(కరువు విషయమై చర్చించేందుకు గాను అవకాశం ఇవ్వాలని గౌరవ సభ్యులు శ్రీ టి.జీవన్ రెడ్డి గారు, డా.జి.చిన్నారెడ్డి గారు గౌరవ సభాపతిని కోరడం జరిగింది.)

శ్రీ కె.చంద్రశేఖర్ రావు (ముఖ్యమంత్రి): అధ్యక్షా, అందరూ కూర్చోండి, దయచేసి సహకరించండి, బి.ఎ.సి సమావేశం ఉంది, అందులో మాట్లాడుకుందాము. ప్రపంచ వ్యాప్తంగా అనుసరించబడే విధానాన్ని అనుసరించి 140 నుంచి 150 దేశాల్లో అవలంభిస్తున్న

విధానాలు, తద్వారా ఆయా దేశాలకు కలుగుతున్న ప్రయోజనాలు అన్నింటిని దృష్టిలో ఉంచుకొని, గత యు.పి.ఎ. ప్రభుత్వం నుంచి మొదలుకొని ఈ రోజు ప్రధానిగా ఉన్న నరేంద్ర మోదీ ప్రభుత్వం వరకు ఒకే దేశం ఒకే పన్ను ఉండాలనే విధానంతో రాజ్యాంగ సవరణతో రూపొందించిన బిల్లే ఈ గూడ్స్ అండ్ సర్వీస్ ట్యాక్సెస్ బిల్లు. రాజ్యాంగ సవరణకు సంబంధించి చర్చోపచర్చలు జరిగిన తరువాత మంచి చెడులన్నీ కూలంకషంగా చర్చించి అన్ని పార్టీలు జాతీయ స్థాయిలో అవగాహనకు వచ్చిన తరువాత యునానిమస్‌గా పార్లమెంటు ఉభయసభలు ఈ రాజ్యాంగ సవరణ బిల్లును పాస్ చేయడం జరిగింది. ఇది రాజ్యాంగానికి సంబంధించిన బిల్లు కాబట్టి పార్లమెంటు ఉభయసభలు మాత్రమే పాస్ చేస్తే సరిపోదు. కాబట్టి దేశంలో ఉండే వివిధ రాష్ట్రాల సభలు సగానికి పైబడి శాసన సభలు ఈ రాజ్యాంగ సవరణ బిల్లును ఆమోదిస్తేనే అది పరిపూర్ణం అవుతుంది. కాబట్టి లోక్‌సభ నుంచి అన్ని శాసనసభలకు అభ్యర్థన వచ్చింది. ఈ రాజ్యాంగ సవరణ బిల్లుకు సహకరించాలని, ఇప్పటికే నాకున్న సమాచారం మేరకు దాదాపు 7 నుంచి 8 రాష్ట్రాలు పార్టీలకతీతంగా ఈ బిల్లును పాస్ చేసి పంపించాయి. ఈ రోజు మనం కూడా మన అనుమతిని తెలిపేందుకు గాను గవర్నర్ గారి అనుమతి తీసుకొని ఈ జి.ఎస్.టి. బిల్లు కోసం ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసుకున్నామనే విషయం తమ ద్వారా అందరికీ తెలుసు. దీంట్లో రెండు మూడు విషయాలు సభ్యుల దృష్టికి తీసుకురావాల్సిన అవసరం ఉంది.

ట్యాక్స్ వసూలు చేసే పద్ధతిలో రాజ్యాంగ బద్ధంగా కొన్ని ట్యాక్స్‌లు వసూలు చేసే సంపూర్ణ అధికారం కేంద్రానికి ఉంది. సెంట్రల్ ఎక్సైజ్, కస్టమ్స్ వారి పరిధిలో ఉంటుంది. అలాగే లగ్జరీ ట్యాక్స్, వ్యాట్ దాదాపు 10 నుంచి 12 రకాల ట్యాక్స్‌లు వసూలు చేసే అధికారం రాష్ట్రాల పరిధిలో ఉంది. ఈ బిల్లు ఆమోదం పొందిన తరువాత మొత్తం అంతా కూడా జి.ఎస్.టి. కౌన్సిల్ పరిధిలోకి వెళుతుంది. ఈ జి.ఎస్.టి. ఇంకా బిల్లు దశలోనే ఉంది, యాక్ట్ కాలేదు. రాష్ట్రాలన్నీ పాస్ చేసి పంపిస్తే అప్పుడు అది యాక్ట్ అవుతుంది. ఆ యాక్ట్ క్రింద జి.ఎస్.టి. కౌన్సిల్ ఏర్పడితే ఆ కౌన్సిల్‌కి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి గారు ఛైర్మన్‌గా ఉంటారు. అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా ప్రాతినిధ్యం ఉంటుంది. ఆ జి.ఎస్.టి. కౌన్సిల్ అనేది ఏ ట్యాక్స్‌కు ఏ శ్లాబ్ ఉండాలి, ఎంత స్థాయిలో ఉండాలి అనే నిర్ణయాలను జి.ఎస్.టి. కౌన్సిల్ చూస్తుంది. జి.ఎస్.టి. కౌన్సిల్ రూపకల్పన చేసిన తరువాత మళ్లీ అది బిల్లు రూపంలో పార్లమెంటు ఉభయసభల్లో ప్రవేశ పెట్టిన తరువాత అక్కడ పాస్ అయితే అప్పుడు ఆ బిల్లు దేశంలో అమలులోకి వచ్చే అవకాశం ఉంది.

గౌరవ సభ్యుల లాభం కోసం ఈ విషయం వారి గమనంలో పెట్టాలని నేను ప్రయత్నం చేస్తున్నాను. ఇది జరగబోయే విషయం, దీనిలో ఉండే ఒక మంచి అంశమేమిటంటే మన ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ గారు జి.ఎస్.టి. బిల్లు కోసం జరిగే అనేక సమావేశాలకు ఢిల్లీ వెళ్లడం జరిగింది. మన కమర్షియల్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన సెక్రటరీ గారు, కమర్షియల్ ట్యాక్స్ కమీషనర్, మన అధికారులు, వీరంతా ఢిల్లీ వెళ్లి అక్కడ సమావేశానికి హాజరై మన అభిప్రాయాలను స్పష్టంగా చెప్పడం జరిగింది. ఇది పన్నుల విధానం కాబట్టి ఏ రాష్ట్రం కూడా తమ పన్నును కోల్పోవడానికి సిద్ధపడదు. పార్టీలకు అతీతంగా అన్ని రాష్ట్రాలు ఏకవై నిర్మొహమాటంగా ఇప్పుడు దేశంలో బిజెపి పాలనలో ఉన్నప్పటికి, బిజెపి పాలిత రాష్ట్ర ముఖ్యమంత్రులు, ఇతర ముఖ్యమంత్రులతో కలిసి రాష్ట్రాల ప్రయోజనాలు కాపాడే విధంగా అక్కడ అందరూ కూడా చెప్పడం జరిగింది. దానికి స్పందించిన కేంద్రం ఒక హామీని ఇవ్వడం జరిగింది. గతంలో సెంట్రల్ సేల్స్ ట్యాక్స్ విషయంలో రాష్ట్రాలకు కొంత నష్టం జరిగింది. మీరు రీయింబర్స్ చేస్తామని చేయలేదు, కనుక ఇప్పుడు అలా ఉంటే మేము ఒప్పుకోమని రాష్ట్రాలు చెప్పడం జరిగింది. దానిపై ఆలోచించిన కేంద్రప్రభుత్వం బిల్లులోనే స్పష్టంగా పొందుపరచింది. కొన్ని రాష్ట్రాలకు అనుమానాలు ఉన్నాయి. మ్యానిఫ్యాక్చరింగ్ స్టేట్స్‌కు ఈ చట్టం వలన లాభం జరుగుతుందని, కన్జ్యూమర్‌గా ఉంటే రాష్ట్రాలకు ఈ చట్టం ద్వారా లాభం జరుగుతుందనేటటువంటి రకరకాల బిన్నాభిప్రాయాలు ఉన్నాయి. వాస్తవంగా చెప్పాలంటే దేశ స్థాయిలో ఆర్థిక పరమైన పారదర్శకతను పెంచడానికి, పన్నుల ఎగవేతను తగ్గించడానికి దేశంలో ఒక చట్టం పన్నుల విధానం ఉండాలని బిల్లును తీసుకొస్తున్నారు. అయితే ఇందులో రాష్ట్రాలకు కేంద్రం ఇచ్చిన గ్యారంటీ ఏమంటే ఏ విధమైన పరిణామాలు చోటు చేసుకున్నప్పటికి అనుమానిస్తున్న విధంగా, అపోహపడుతున్న విధంగా, కొన్ని రాష్ట్రాలకు ఏదైన లోటు జరిగితే అంటే వాళ్లకు వచ్చే రెవెన్యూ కంటే తగ్గే పరిస్థితి ఉంటే 5 సంవత్సరాల వరకు దాన్ని కేంద్రమే భరిస్తుందని చట్ట రూపంలో ఈ చట్టంలోనే దాన్ని పొందుపరుస్తూ రాష్ట్రాలకు హామీ ఇచ్చారు. కాబట్టి ఇప్పుడు రాష్ట్రాలు కూడా దీన్ని అంగీకరించడం జరిగింది. అందుకే పార్టీలకు అతీతంగా హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ, అక్కడ ఈ బిల్‌ను పాస్ చేశారు. నితీష్‌కుమార్ ముఖ్యమంత్రిగా ఉన్న బీహార్‌లో జె.డి. ప్రభుత్వం ఉన్నప్పటికీ, ఆ శాసనసభలో కూడా ఈ బిల్‌ను పాస్ చేశారు. ఇలా దేశమంతటా కూడా బిల్లును పాస్ చేస్తున్నారు. కేంద్రం నుంచి తెలంగాణ రాష్ట్రానికి అభ్యర్థనలు రావడం

జరిగింది. ఎందుకంటే ఈ బిల్లును ఎంత త్వరగా తీసుకొని వస్తే అంత మంచిది. దీని తర్వాత వచ్చే కొన్ని పరిణామాలు కూడా సెటిల్ కావల్సిన అవసరం ఉంటుందనే ఉద్దేశంతో ప్రధానమంత్రిగారు స్వయంగా నాతో మాట్లాడడం జరిగింది. అందుకే గవర్నర్ గారి ఆదేశాల మేరకు తమరి అనుమతితో మనం కూడా ఈ రోజు ఈ శాసనసభ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకొని ముందుకు పోతున్నాము. దీని ద్వారా రాష్ట్రాలకు కలిగే లాభం ఏమంటే సర్వీస్ ట్యాక్స్ సెక్టార్లన్నీ దేశమంతటా, రాష్ట్రమంతటా బాగా విస్తరించి ఉంటాయి. తరువాత మిగతా ట్యాక్సులు ఉండేవి.

11.10 ఉ. రాష్ట్రానికి కమర్షియల్ ట్యాక్స్, సేల్స్ ట్యాక్స్, వ్యాట్ ప్రధానమైన వనరుగా ఉండేది. దీనిలో రెండు విషయాలు చెబుతాను. స్థూలంగా మనకు గత సంవత్సరం రూ.31,117 కోట్లు కమర్షియల్ ట్యాక్స్ రూపంలో రాష్ట్ర ఖజానాకు సమకూరింది. అందులో రూ.16వేల కోట్లకు పైబడి మనకు వ్యాట్ ద్వారా వచ్చింది. మిగతాది పెట్రోలియం ప్రొడక్ట్స్, ఎక్సైజ్ ఇతరత్రా ద్వారా మనకు సమకూరింది. వ్యాట్ రూ.16వేల కోట్లకు సంబంధించిన కమర్షియల్ ట్యాక్స్ అంటే వ్యాట్ ద్వారా వచ్చే దాని మీద మాత్రమే జి.ఎస్.టి. ఆపరేట్ అవుతుంది తప్ప పెట్రోల్, ఎక్సైజ్ మీద జి.ఎస్.టి. ఆపరేట్ కాదు. అది మన రాష్ట్రం యొక్క హక్కు. దానిని కోల్పోము. రూ.16వేల కోట్ల మీద మనకు వాటా వచ్చే ఆస్కారం ఉంది. ఇంకో విషయం మనం గమనించాలి. సర్వీస్ ట్యాక్స్ కేంద్ర పరిధిలో ఉంటుంది. అందులో రాష్ట్రాలకు వాటా లేదు. కాని సర్వీస్ ట్యాక్స్‌లో రాష్ట్రాలకు 50 శాతం వాటా మనకు జి.ఎస్.టి. బిల్లు ద్వారా వస్తుంది. కొంత నష్టం జరిగినా సర్వీస్ ట్యాక్స్‌లో మనకు వాటా వస్తుంది కాబట్టి మనకు లాభం వచ్చే అవకాశం ఉంటుంది. మన రాష్ట్రానికి సంబంధించి మనం కొన్ని రంగాలలో ఇ–కామర్స్, సాఫ్ట్‌వేర్ ఎక్స్‌పోర్ట్, ఇతర సర్వీస్ విషయాలలో మన రాష్ట్రం చాలా ఫాస్ట్‌గా ముందుకు పోతోంది. సర్వీస్ ట్యాక్స్ గ్రోత్‌రేటు తీసుకుంటే 35 శాతం ఉంది. మనం దానిని హెల్దీ ట్రెండ్ క్రింద భావించవచ్చు. 35 శాతం ఉండే సర్వీస్ ట్యాక్స్‌లో జి.ఎస్.టి. 50 శాతం మనకు వస్తే లాభపడే ఆస్కారం మనకు ఉంటుంది.

ఏదేమైనా ఇక్కడ ఒక విషయం చెప్పక తప్పదు. జి.ఎస్.టి. కౌన్సిల్ వచ్చి విధి విధానాల రూపకల్పన జరిగిన తరువాత అన్ని రాష్ట్రాల అభిప్రాయాలు తీసుకొని శ్లాబ్‌రేట్సు నిర్ణయిస్తే తప్ప మనం ఒక ఆలోచనకు రాలేము. జి.ఎస్.టి. కౌన్సిల్‌లో అన్ని రాష్ట్రాలకు సభ్యత్వం ఉంటుంది. అన్ని రాష్ట్రాలు సేఫ్‌గా ఉంటాయని చెప్పవచ్చు. ఎవరికి ఏ రకమైన నష్టం వచ్చినా ఐదు సంవత్సరాలలో దానిని భర్తీ చేస్తామని కేంద్రం హామీ ఇచ్చింది. ఆ విషయమై చట్టంలోనే పొందుపరిచి, కేంద్రం ఇస్తానని అన్నది కాబట్టి నాలుగు విషయాలు చెప్పాను. సభా నాయకుడిగా సభ్యులకు చెప్పవలసిన అవసరం ఉంది కాబట్టి నా ప్రయత్నం చేశాను. ఇప్పటి వరకు తొమ్మిది రాష్ట్రాలు జి.ఎస్.టి. బిల్‌ను పాస్ చేశాయి. మనం పదవ రాష్ట్రంగా పాస్ చేస్తున్నాము.

Speaker Sir, with your kind permission, under Rule 363 (2) of Rules of Procedure & Conduct of Business in Telangana State Legislative Assembly, I beg to move the following Resolution:

" That the House ratifies the amendment to the Constitution of India falling within the purview of Clauses b & c of the proviso to Clause (2) of Article 368 proposed to be made by the Constitution 122nd Amendment Bill, 2014 as passed by both the Houses of Parliament."

MR. SPEAKER: Resolution moved. Now, discussion on the Resolution.

SRI K. CHANDRASEKHAR RAO: I request the Hon'ble Members to pass the Resolution unanimously.

డా. జి. చిన్నారెడ్డి (వనపర్తి): అధ్యక్షా, భారత రాజ్యాంగంలో 122వ అమెండ్‌మెంట్ బిల్లును వస్తువులు – సేవల పన్నులు భారత దేశంలో ప్రవేశ పెట్టాలని పార్లమెంట్‌లో తీసుకురావడం జరిగింది. కాన్‌స్టిట్యూషన్ అమెండ్‌మెంట్ ఎప్పుడు, ఎక్కడ జరిగినా ఉభయసభలు ఆమోదించడమే కాకుండా దేశంలో ఉండే కనీసం సగం రాష్ట్రాలు ఈ కాన్‌స్టిట్యూషన్ అమెండ్‌మెంట్‌ను రాటిఫై చేస్తేనే అది అమలులోకి వస్తుంది. అలాంటి రాటిఫికేషన్‌కు సంబంధించి మన గౌరవ ముఖ్యమంత్రిగారు తెలంగాణ రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టడం జరిగింది.

ఒక దేశం – ఒకే రకమైన పన్ను – ఒక మార్కెట్ అనే ఉద్దేశముతో 2005వ సంవత్సరంలో ఆనాడు ఉండే యు.పి.ఎ. ప్రభుత్వం ఈ అమెండ్‌మెంట్ కోసం ప్రయత్నం చేయడం జరిగింది. కాని కొన్ని రాజకీయ పార్టీలు ఆనాడు సహకరించకపోవడం వల్ల అది మనం సాధించుకోలేక పోయాము. 2005వ సంవత్సరంలో ఆనాడు ఉండే ఆర్థిక శాఖామాత్యులు చిదంబరం గారు తన బడ్జెట్ ప్రసంగంలో ప్రస్తావన చేయడం జరిగింది. 2011వ సంవత్సరంలో ఈ కాన్‌స్టిట్యూషన్ అమెండ్‌మెంట్‌ను పార్లమెంట్‌లో 115వ అమెండ్‌మెంట్‌గా ప్రవేశ పెట్టడం జరిగింది.

గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా కొందరికి దీని మీద అపోహలున్నాయి. ఈ చట్టాన్ని మనం అమలు పరిస్తే నష్టపోతామేమోననే ఆలోచన కొంతమందిలో ఉంది. ప్రధానమంత్రిగా

ఉన్న గౌరవనీయులు నరేంద్రమోడీగారు గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ రాజ్యాంగసవరణను వ్యతిరేకించడం జరిగింది. మన దేశంలో మాన్యుఫాక్చరింగ్ రాష్ట్రాలుగా తమిళనాడు, మహారాష్ట్ర, గుజరాత్‌లను గుర్తించాము. ఎందుకంటే గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పిన విధంగా ఈ మూడు రాష్ట్రాలు ఉత్పాదక రాష్ట్రాలు కాబట్టి రాజ్యాంగ సవరణ ద్వారా జి.ఎస్.టి.ని ఆమోదిస్తే ఎక్కువగా నష్టపోతామనే ఆలోచన నరేంద్రమోడీగారికి ఉండడం వల్ల వ్యతిరేకించడం జరిగింది. వారే ప్రస్తుతం ప్రధానమంత్రి కావడం, ఈ రోజు ఈ అమెండ్‌మెంట్‌ను తీసుకురావడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారు తెలియ చేసిన విధంగా ఏ రాష్ట్రాలు నష్టపోతాయో ఆ నష్టాన్ని ఐదు సంవత్సరాల వరకు కేంద్రం భర్తీ చేస్తుందనే వాగ్దానం చేసింది కాబట్టి అందరూ ఈ బిల్లును ఆమోదించడానికి సిద్ధమయ్యారు. అదే విధంగా రెండు సంవత్సరాల వరకు ఒక శాతం ట్యాక్స్‌ను అధికంగా అమలు చేసుకోవడానికి అధికారం ఇస్తామనే మాట కేంద్ర ప్రభుత్వం చెప్పడం వల్ల ఈ బిల్లుకు అవకాశం వచ్చిందని సవినయంగా మనవి చేస్తున్నాను.

మనకు స్వాతంత్ర్యం వచ్చిన పది సంవత్సరాలలో జిడిపిలో వ్యవసాయం ప్రథమ స్థానంలో ఉండేది. రెండవ స్థానం పారిశ్రామిక రంగానికి, మూడవ స్థానం సేవలకు – సర్వీసులకు ఉండేది. కాని అది ఈరోజు రివర్స్ అయిందని సభ దృష్టికి తెస్తున్నాను. ఈ రోజు భారత దేశం యొక్క జి.డి.పి.లో 57 శాతం సర్వీస్ ద్వారానే వస్తుంది. మన రాష్ట్రంలో ఉండే జి.ఎస్.డి.పి.లో దాదాపు 60 శాతం సర్వీసెస్ ద్వారా వస్తుందనే మాట సభకు తెలియ చేస్తున్నాను. ఈ రోజు మన రాష్ట్రంలో పద్నాలుగు శాతం సర్వీస్ ట్యాక్స్ ఉంది. స్వచ్ఛ భారత్ రూపంలో .5 శాతం సెస్ వసూలు చేస్తున్నారు. ఈ సర్వీస్ ట్యాక్స్ 14.5 శాతం ఉంది. కాని ఈ రోజు జిఎస్‌టి ట్యాక్స్‌ను దాదాపుగా 18 శాతం ఉంచాలని లోక్‌సభలో, రాజ్యసభలో మాట్లాడిన అన్ని పక్షాల నాయకులు ప్రభుత్వానికి సూచించడం జరిగిందని సభకు తెలియ చేస్తున్నాను. ప్రభుత్వం దీనిని కొంతకాలం వరకు 24 శాతం ఉంచాలా, 25 శాతం ఉంచాలా అనే ఆలోచన కూడా చేసింది. కాని 14.5 శాతం ఉండే సర్వీస్ ట్యాక్స్ ఒకేసారి పది శాతం పెంచితే ప్రజలు చాలా ఇబ్బందులు పడతారు, ప్రభుత్వంపై వ్యతిరేకత వస్తుందని ఆలోచన చేయడం జరిగింది. అందువల్ల పదమూడవ ఫైనాన్స్ కమీషన్ రెవెన్యూ నాన్ రిటర్న్స్ ప్రకారం 18 శాతం ఉంటుందని పదమూడవ ఫైనాన్స్ కమీషన్ రికమండ్ చేయడం జరిగింది.

11.20 ఉ. దాదాపుగా 18 శాతానికి పన్నుని ఖాయం చేయవచ్చు అనే ఆలోచనతో అందరూ ఉన్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పినట్లుగా కాన్స్‌టిట్యూషనల్ అమెండ్‌మెంట్‌కి సంబంధించి రేటిఫికేషన్ అయిన తరువాత మళ్లీ విధివిధానాలు పార్లమెంట్ ద్వారా వస్తాయి. సెంట్రల్ గూడ్స్ సర్వీసెస్ ట్యాక్స్ సెంట్రల్ గవర్నమెంట్ పరిధిలో ఉంటుంది. ఇంటిగ్రేటెడ్ గూడ్స్ సర్వీసెస్ ట్యాక్స్ అనేది రెండు రాష్ట్రాల మధ్య లేదంటే ఒక రాష్ట్రం మిగతా రాష్ట్రాలతో వ్యాపార లావాదేవీలు జరిపినప్పుడు పన్ను భాగం ఏ రాష్ట్రానికి ఎంత భాగం వెళ్లాలి అనే విషయం గురించి తెలుపుతుంది. స్టేట్ జీ.ఎస్.టి. అనేది టోటల్‌గా రాష్ట్ర ప్రభుత్వం పైనే ఆధారపడి ఉంటుందని నేను సవినయంగా మనవిచేస్తున్నాను. అందుకని 18 శాతం పన్ను ఉంటే బాగుంటుందని అందరి ఆలోచన. మనం ఈరోజు 14.5 శాతం పన్నుని వసూలు చేస్తున్నాము. దీన్ని కేంద్రం ఆమోదించి 18 శాతానికి పెంచితే మన రాష్ట్రానికి బాగా లాభం ఉంటుందని అందరూ అనుకుంటున్నారు. ఎక్కువ శాతం పన్నుల ద్వారా డబ్బు ప్రభుత్వానికి అందే అవకాశం ఉంటుందని అందరం చెబుతున్నాం. కెనడా లాంటి దేశం 2001 సంవత్సరంలోనే జీ.ఎస్.టీ. బిల్లును తీసుకురావడం జరిగింది. జీ.ఎస్.టి. బిల్లును విధానాన్ని ప్రవేశపెట్టిన ఆ ప్రభుత్వం, మూడింటిలో రెండు వంతులు మెజారిటీ ఉన్న ఆ పార్టీ, ఈ / జీ.ఎస్.టి. బిల్లును తీసుకొచ్చిన రెండు సంవత్సరాల తరువాత అంటే 2003 లో ఎన్నికలకు వెళ్తే కేవలం రెండు స్థానాలలోనే గెలిచిందని నేను సవినయంగా మనవిచేస్తున్నాను. అలాంటి అన్‌రెస్ట్ ప్రజలలో రావడం జరిగిందని తెలియజేస్తున్నాను. కెనడాలో అతి తక్కువ జీ.ఎస్.టి.ని ఇప్పుడు వసూలు చేస్తున్నారు. కేవలం అయిదు శాతం జీ.ఎస్.టి.ని మాత్రమే వసూలు చేస్తున్నారు. ట్యాక్సులు పెంచితే ప్రజలు తిరగబడుతున్నారని తగ్గించి ఉండొచ్చని నేను అనుకుంటున్నాను. ఎంత వీలైతే అంత, మనం ఈ ట్యాక్సులను తగ్గిస్తే బాగుంటుందని నేను సవినయంగా మనవిచేస్తున్నాను. వేదవ్యాసుడు మహాభారతంలో ఒక మాట చెప్పాడు. ఏ ప్రభుత్వమైనా పన్నులపైన ఆధారపడి ప్రభుత్వాన్ని నడిపించాలి. మనం ప్రవేశపెట్టే వెల్ఫేర్ స్కీమ్స్‌కి, ప్రభుత్వ పరిపాలనకు కావలసిన డబ్బును ట్యాక్సుల ద్వారానే వసూలు చేసుకుంటున్నాము. ట్యాక్సులనేవి ప్రజలకు ఇబ్బంది కలుగకుండా ఉండాలి. దాని గురించి వేదవ్యాసుడు మహాభారతంలో ఏం చెప్పాడంటే, తేనెటీగలు పుష్పాలలో ఉండే మకరందాన్ని పుష్పాలకు ఇబ్బంది కలుగకుండా సేకరించి తేనె తయారుచేసుకున్నట్లుగా ప్రభుత్వాలు ప్రజలపైన తక్కువ పన్నులు వేసి ప్రభుత్వాన్ని నడిపించాలి. అదే విధంగా అర్థశాస్త్రం రాసిన కౌటిల్యుడు ఏమన్నాడంటే, మనం విధించే పన్నులు ప్రజలకు బాధ కలిగించకూడదన్నారు. ఈ మాటను దాదాపు రెండు వేల

సంవత్సరాల క్రితం కౌటిల్యుడు చెప్పడం జరిగింది. ధనిక దేశాలే ఈ ట్యాక్సులు తగ్గించే ప్రయత్నం చేస్తున్నాయి. అభివృద్ధి చెందడానికి సిద్ధంగా ఉన్న దేశం ఇంకా తక్కువగా పన్నులు వసూలు చేస్తే బాగుంటుందని నేను సభద్వారా అందరి దృష్టికి తీసుకొస్తున్నాను. జీ.ఎస్.టీ. బిల్లు తీసుకురావడం వల్ల కొన్ని వస్తువుల ధరలు తగ్గుతాయి, కొన్ని వస్తువుల ధరలు పెరుగుతాయని అంటున్నారు. ముఖ్యంగా కారుల ధరలు, కొన్ని లగ్జరీ వస్తువుల ధరలు తగ్గుతాయని చెబుతున్నారు. ప్రభుత్వాలు పేద వారి సంక్షేమం గురించి పాటుపడాలి, ధనవంతుల సంక్షేమం గురించి కాదనే విషయాన్ని తప్పకవారు దృష్టిలో ఉంచుకోవలసిన అవసరం ఉంది. లిక్కర్, టొబాకో వంటివి మంచి వస్తువులు కాదని ఈ బిల్లులో పొందుపరచడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి గారు పెట్రోల్, పెట్రోలియం ప్రొడక్ట్స్ ఈ బిల్లు పరిధిలోకి రావని చెప్పడం జరిగింది. రాష్ట్రంలో చాలా పెద్దఎత్తున వస్తున్న రెవెన్యూ, పెట్రోల్‌పైన వేస్తున్న సుంకం ద్వారానే వస్తుందని మనవి చేస్తున్నాను. భారతదేశంలో అప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అదే విధంగా ఇప్పుడు మన రాష్ట్రం కూడా మధ్యతరగతి ప్రజల పైన ఈ సుంకాన్ని విధించి వారిని ఇబ్బంది పెడుతున్నామని నేను సవినయంగా మనవిచేస్తున్నాను. వాస్తవంగా డీజిల్ ప్రొడక్షన్ గురించి చెప్పాలంటే, ఒక లీటర్‌కు పదిహేను రూపాయలు మాత్రమే అవుతుంది. ట్రాన్స్‌పోర్ట్ ఛార్జెస్, హ్యాండ్‌లింగ్ ఛార్జెస్, ప్రభుత్వం విధించే సుంకం కలుపుకుంటే యాభైనాలుగు రూపాయలకు మనం కొనుక్కోవడం జరుగుతుంది. ఉత్పత్తి ధర కేవలం పదిహేను రూపాయలే. అంత తక్కువగా డీజిల్ క్రూడ్ రేట్ ఉందని మనవిచేస్తున్నాను. రాష్ట్ర పరిధిలోనే పెట్రోలియం, పెట్రోలియం ప్రొడక్ట్స్ ఉన్నాయి కాబట్టి మధ్యతరగతి కుటుంబీకులు ఎక్కువగా వాడే వాహనాల ఇంధనం ధరను, రైతులు ట్రాక్టర్లకు, మోటర్లకు వాడే ఇంధనం ధర తగ్గిస్తే బాగుంటుంది. లిక్కర్ మీద ఎంత పెంచినా తప్పులేదు. లిక్కర్, టొబాకో వల్ల సమాజంలో కొన్ని చెడు పరిణామాలను మనం చూస్తున్నాము. నేర ప్రవృత్తి పెరగడానికి లిక్కర్ కన్‌జంప్షన్ పెరగడమే ఒక కారణంగా మనం చూస్తున్నాము. పెట్రోలియం ప్రొడక్ట్స్‌పై మీకు అధికారం ఉంది కాబట్టి డీజిల్, పెట్రోల్‌పైన తగ్గించి, టొబాకో, లిక్కర్ పైన ట్యాక్స్ పెంచితే బాగుంటుంది. టొబాకో పైన స్టేట్ ట్యాక్స్ ఉంది, సెంట్రల్ ట్యాక్స్ కూడా ఉంది. ఈ విషయమై ఎక్కువగా చర్చిస్తే, ఈ ట్యాక్సులను మారుస్తారనే ఉద్దేశ్యం మాది కాదు. పార్లమెంట్‌లో చిదంబరం, సీతారం ఏచూరి గార్లు ఎన్నో విషయాలు చెప్పడం జరిగింది. జీ.ఎస్.టీ. బిల్లుకి సంబంధించి నాకు ఇప్పుడు మాట్లాడే అవకాశం వచ్చింది కాబట్టి కాన్స్‌టిట్యూషనల్ ఆబ్లిగేషన్‌ని మనం పూర్తి చేసి, సభ్యులు చేసిన మంచి సూచనలను కూడా కేంద్రానికి, పార్లమెంట్‌కి పంపిస్తే, ఫైనల్ బిల్లులో పొందుపరచడానికి అవకాశం ఉంటుందని నేను సవినయంగా మనవిచేస్తున్నాను. గతంలో మనకు మల్టిపుల్ ట్యాక్సెస్ అంటే ఎంట్రీ ట్యాక్సెస్, కమర్షియల్ ట్యాక్సెస్ ఉండేవి. మల్టిపుల్ ట్యాక్సులను వసూలు చేసుకోడానికి మనకుండేటువంటి వ్యవస్థ సరిపోని కారణంగా దేశం మొత్తంలో ఒకే తరహా పన్ను రావడం జరిగింది. ఇటువంటి సరళీకృత విధానాన్ని ప్రవేశపెట్టడం వల్ల పన్నుల ఎగవేత చాలావరకూ తగ్గింది. వస్తువులు అమ్ముకున్నప్పుడు, ఆ కట్టేటువంటి ట్యాక్స్ ద్వారా ప్రభుత్వానికి ఎక్కువ డబ్బు వస్తే ప్రభుత్వం కూడా ఎక్కువ పనులు చేయగలుగుతుందని మనవిచేస్తున్నాను. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలపైన బడ్జెట్ సమావేశాలలో అసెంబ్లీలో ప్రతి శాసనసభ్యుడు ప్రతి డిమాండ్ పైన మాట్లాడి, మనం డిమాండ్స్ పాస్ చేసిన తరువాత అమలులోకి వచ్చేసరికి చాలా మార్పులు వస్తున్నాయనే బాధ చాలా మందికి ఉంది. పార్లమెంట్‌లో బడ్జెట్ ఆమోదం తెలిపి, ప్రభుత్వానికి అధికారం ఇచ్చిన తరువాత ఆ డబ్బును ఖర్చు పెడుతున్నాము. మనకుండేటువంటి అప్పు కూడా చాలా పెరిగింది. ముప్పై మూడు వేల కోట్ల రూపాయలు అప్పు తీసుకోవడం జరిగింది. జీ.ఎస్.టీ. ద్వారా మనకు ఎక్కువగా ఆదాయం వచ్చే అవకాశం ఉంది కాబట్టి భవిష్యతులో అయినా ప్రజలపైన భారం మోపకుండా మనకువచ్చే ట్యాక్సులను సరిగ్గా వసూలు చేసుకొని, వాటిని సరిగ్గా ఖర్చుపెట్టి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా చేసుకొని ప్రభుత్వం ముందుకు వెళ్లాలని

**11.30 ఉ.** తమరి ద్వారా నేను తెలియజేస్తూ గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన రాజ్యాంగసవరణ బిల్లును హృదయపూర్వకంగా స్వాగతిస్తూ కాంగ్రెస్ పార్టీ తరుపున ఈ బిల్లుకు మేమందరం సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ నాకిచ్చిన ఈ అవకాశానికి గౌరవ సభాపతి గారికి ధన్యవాదాలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ జి. కిషన్‌రెడ్డి (అంబర్‌పేట్): అధ్యక్షా, ఒక రాజ్యాంగపరమైన సవరణకు సంబంధించి లోక్‌సభ, రాజ్యసభ ఆమోదం చేసినటువంటి బిల్లును ఈరోజు మన తెలంగాణ తొలి శాసనసభ చర్చించడం చాలా సంతోషకరమైన అంశం. ముఖ్యంగా ముఖ్యమంత్రిగారు ఏకాభిప్రాయ సాధనకు కృషిచేసి శాసనసభ ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేసి బిల్లును ఆమోదింపజేసి మన శాసనసభ ద్వారా కేంద్రానికి పంపడం కోసం తీసుకున్న నిర్ణయానికి నేను మనస్ఫూర్తిగా గౌరవ ముఖ్యమంత్రి గారికి, రాష్ట్ర ప్రభుత్వానికి అభినందనలు తెలియజేస్తూ, ఈ బిల్లుపై మాట్లాడేందుకు అవకాశం కల్పించిన

సభాపతి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. జి.ఎస్.టి బిల్లుకు ఆమోదం అనేది భారత ఆర్థిక సంస్కరణల చరిత్రలో ఒక మైలు రాయిగా నిలిచిపోతుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. జీ.ఎస్.టి. అంటే గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్. పన్నుల వసూళ్లలో ఉన్న అవినీతిని అరికట్టడానికి జి.ఎస్.టి బిల్లు ద్వారా ఉపయోగపడుతుంది. జి.ఎస్.టి బిల్లు కేవలం వినియోగదారులకో, వ్యాపారులకో లేదంటే ఉత్పత్తి చేసే ఇండస్ట్రియలిస్టులకో మేలుచేసే బిల్లు కాదు. ఇది మన దేశంలోని సామాజిక సంక్షేమ కార్యక్రమాల అమలుకు ఉపయోగపడే ఆర్థికపరమైన లాభం కూడా ఈ బిల్లు ద్వారా మన దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఇది వ్యాపార వర్గానికి, వాణిజ్య వర్గానికి, అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు, ఉత్పత్తిదారులు మొదలైన వారందరికీ మేలుచేసే బిల్లు కాబట్టే ఈ బిల్లుకు దేశవ్యాప్తంగా రాజకీయాలకు, భాషలకు, ప్రాంతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు, మేధావులు అందరూ ఈ బిల్లుకు స్వాగతం పలుకుతున్నారనే విషయాన్ని మీద్వారా ప్రజలకు తెలియజేస్తున్నాను. GST means, Great Step by Team India. భారతదేశం ఒక జట్టుగా వేస్తున్న ముందడుగు అన్నారు. GST means, Great Step towards the Transformation. అంటే పన్నులకు సంబంధించి పరివర్తన దిశలో వేస్తున్నటువంటి ఒక గొప్ప ముందడుగు అని ప్రధాన మంత్రిగారు చెప్పారు. GST means, Great Step towards the Transparency. పారదర్శకత దిశలో వేస్తున్నటువంటి ఒక గొప్ప ముందడుగని ప్రధానమంత్రి గారు చెప్పారు.

స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో బ్రిటీష్ ప్రభుత్వం ఉప్పు మీద పన్ను వేసినప్పుడు మహాత్మాగాంధీ గారు ఉప్పు సత్యాగ్రహం చేశారు. అదే విధంగా క్విట్ ఇండియా ఉద్యమం కూడా జరిగింది. అంటే ఆరోజు మనం పన్నుల సంస్కరణల కోసం చేసిన పోరాటాలుగా వాటిని భావించాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సుమారు పదిహేడు రకాల పన్నులకు ఉపశమనం కల్పించే బిల్లు ఈ జి.ఎస్.టి బిల్లు. కాబట్టి జి.ఎస్.టి బిల్లును ఆమోదించుకుంటే పదిహేడు రకాల పన్నుల నుంచి ప్రజలకు విముక్తి లభించడంతోబాటు ఏకీకృత పన్నుల వసూళ్లు ఈ జి.ఎస్.టి బిల్లు ద్వారా లాభం చేకూరుతుందని మనవి చేస్తున్నాను. మనం ఎన్ని రకాల పన్నులు చెల్లిస్తున్నామనేది వ్యాపారస్థులకు గానీ ప్రజలకు గానీ అర్థం కాని పరిస్థితులలో వాటన్నింటికి తెరదింపే ప్రయత్నం జి.ఎస్.టి ద్వారా మనం చేయడం జరుగుతుంది. పన్నులంటే భయపడే పరిస్థితి నుంచి జి.ఎస్.టి బిల్లు ద్వారా ప్రజలకు మేలు జరగడమే కాకుండా one Nation, one tax and one rate అనేది ఈ జి.ఎస్.టి బిల్లు ద్వారా దేశమంతా అమలు జరుగుతుంది. 122వ రాజ్యాంగ సవరణ ద్వారా కీలకమైన సమస్యలకు పరిష్కారం లభిస్తుందని మనవి చేస్తున్నాను. మన దేశంలో టు ట్రిలియన్ డాలర్స్‌తో కూడిన ఆర్థిక వ్యవస్థ అమలులో ఉన్నది. 1.3 బిలియన్స్ వినియోగదారులు మన దేశంలో ఉన్నారు. వీళ్లందరికి కలిపి ఒక సింగిల్ మార్కెట్‌గా ఈ జి.ఎస్.టి బిల్లు ద్వారా ఏర్పడబోతున్నది. దేశంలో ఉండే అన్ని రకాల వినియోగదారులు, అన్ని రకాల ట్యాక్స్ పేయర్లు అందరు కలిసి ఈ దేశ ఆర్థిక వ్యవస్థను ఒక సింగిల్‌విండోగా, సింగిల్ మార్కెట్‌గా మారబోతున్నది.

భారతదేశానికి 1947లో స్వాతంత్ర్యం వచ్చిన తరువాత అతి పెద్ద పన్నుల సంస్కరణ ఈ జి.ఎస్.టి బిల్లు ద్వారా రాబోతున్నదని తెలియజేస్తున్నాను. సిద్ధాంత వైరుధ్యాలు, రాజకీయ విభేదాలున్నప్పటికి కూడా వాటన్నింటిని పక్కనపెట్టి ఈ దేశ ఆర్థిక వ్యవస్థ బాగుపడాలి, ప్రపంచలోని ఆర్థికపరమైన పోటీకి సంబంధించి అన్ని దేశాలు ఒక దేశంతో ఒక దేశం పోటీ పడుతున్న రోజులివి. అన్ని రాష్ట్రాలు కూడా ఒక రాష్ట్రంతో ఇంకొక రాష్ట్రం పోటీ పడుతున్నాయి. అన్ని జిల్లాలు కూడా ఒక జిల్లాతో ఇంకొక జిల్లా పోటీ పడుతున్నాయి. ఒక రాష్ట్ర శాసనసభ ఇంకొక రాష్ట్ర శాసనసభతో పోటీపడి మేం కూడా అభివృద్ధి చెందాలని అనుకుంటున్న ఈ దేశం అభివృద్ధిలో ఒక ఆరోగ్యకర పోటీ జరుగుతున్న పరిస్థితులలో ఈ జి.ఎస్.టి బిల్లు అందరికీ ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ప్రధానమంత్రి గారు సూచించిన విధంగా Co-operative federalism has enhanced Central revenue allocation to States from 32% to 42%. ఎన్డీయే ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రాలకు 32% ఆదాయం నుంచి 42%కి పెంచిన ఈ దేశంలో జి.ఎస్.టి రావడం వలన అన్ని రాష్ట్రాలకు లాభం చేకూరుతుంది. ఇంతకు ముందే గౌరవ ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ జి.ఎస్.టికి సంబంధించి పన్నురేటు ఎంత ఉండాలి, శ్లాబ్ ఎంత ఉండాలి అనేది ఏ ఒక్కరో నిర్ణయించేది కాదు. కాబట్టి అన్ని రాష్ట్రాలకు సంబంధించిన జి.ఎస్.టి కౌన్సిల్‌కేంద్ర ఆర్థికమంత్రి పర్యవేక్షణలో 29 రాష్ట్రాల ఆర్థికమంత్రులు సభ్యులుగా ఉంటారు. జి.ఎస్.టి కౌన్సిల్ రెగ్యులర్‌గా నిర్వహించబడుతుంది కాబట్టి ఏ రాష్ట్రం కూడా భయపడాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రిగారు చెప్పిన విషయాన్ని

గుర్తుచేస్తున్నాను. రాజకీయాలకన్నా దేశం మిన్న అన్నటువంటి 90 రాజకీయ పార్టీలు మన రాష్ట్రంలో ఉన్న ప్రాంతీయ పార్టీలతో కలిపి దేశంలో ఉండే అన్ని ప్రాంతీయ పార్టీలు కలిపితే సుమారు 90 రాజకీయ పార్టీలు, 29 రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వం కలిసి జి.ఎస్.టి బిల్లు గురించి సంయుక్తంగా అడుగువేస్తున్న సంఘటన మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మొదటిసారి కనిపిస్తున్నదని ఈ సందర్భంగా మీకు మనవిచేస్తున్నాను. ఏక్ భారత్, స్వచ్ఛ భారత్ అనే విధంగా మనందరి స్వప్నం జి.ఎస్.టి బిల్లు. మన దేశంలో రైల్వేలు ఉన్నాయి. దేశమంతా ఒకే యూనిట్‌గా రైల్వే పనిచేస్తున్నది. తపాలా, పోస్టల్‌సర్వీసులు, ఐఏఎస్, ఐపీఎస్ వంటి అధికారులందరూ ఈ దేశానికి సంబంధించిన ఒక సమగ్రమైన చిత్రానికి రూపకల్పన చేస్తున్న సందర్భంలో ఈ జి.ఎస్.టి ద్వారా ఏకీకృత పన్నుల విధానం ఈ దేశంలో అమలు కాబోతున్నదని మనవి చేస్తున్నాను. జి.ఎస్.టి వినియోగదారుడికి బాగా మేలు చేస్తుంది. వివిధ రాష్ట్రాలలో అమలులో వివిధ పన్నుల కారణంగా అనేక రకాలుగా వినియోగదారులు నష్టపోతున్నారు. టోల్‌గేట్స్ కారణంగా అనేక రాష్ట్రాల సరిహద్దులలో వాహనాలను ఆపడం వలన ప్రతి సంవత్సరం 1 లక్షా 40 వేల కోట్ల రూపాయల విలువచేసే ఇంధనం వృథా అవుతున్నది. కాబట్టి ఈ జి.ఎస్.టి ద్వారా టోల్‌గేట్స్‌కు సంబంధించిన విధానం తగ్గిపోయి అది కూడా ఈ దేశానికి లాభం చేకూర్చడంతోబాటుగా కాలుష్యం తగ్గుతుంది, పెట్రోల్ ఉత్పత్తులు కూడా ఆదా అవుతాయి. వేధింపులు, అవినీతి, ఆలస్యం, అక్రమాలకు కూడా జి.ఎస్.టి ద్వారా విముక్తి లభిస్తుందని మనవిచేస్తున్నాను.

11.40 ఉ. తెలంగాణ రాష్ట్రానికి చెందిన వాహనాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోకి వెళ్లినప్పుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వాహనాలు ఇతర రాష్ట్రాలకు వెళ్లినప్పుడు ఎదురయ్యే వేధింపుల నుండి మరియు వాహనాల నెంబర్ ప్లేటును మరియు వాహనాల్లోని వస్తువులను చూసినప్పుడు అధికారుల నుంచి తలెత్తే వేధింపులకు, దేశంలోని ట్రాన్స్‌పోర్టర్లకు, డ్రైవర్లందరికి ఈ జి.ఎస్.టి ద్వారా విముక్తి లభించే అవకాశం లభిస్తుంది. ఈ విధానం వల్ల మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా పనిచేస్తున్న రాష్ట్రాలకు కొంత మేరకు నష్టం జరుగుతుందనే అనుమానాన్ని వ్యక్తం చేయడం జరిగింది. మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా పనిచేస్తున్న తమిళనాడు, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలు తమకు నష్టం జరుగుతుందని కొన్ని సంవత్సరాలుగా ఆందోళన చేయడం జరుగుతోంది. కేంద్ర ప్రభుత్వం అందరికి ఆమోదయోగ్యంగా ఉండే విధంగా ఈ బిల్లును రూపొందించడం జరిగింది. ఈ జి.ఎస్.టి బిల్లులో అలాంటి రాష్ట్రాలకు రక్షణ ఉంది.

2009వ సంవత్సరంలో ఈ బిల్లుకు రూపకల్పన చేయడం జరిగింది. గత 16 సంవత్సరాలుగా మన దేశంలో ఈ అంశమై చర్చ జరుగుతుండగా 2009వ సంవత్సరంలో ఈ బిల్లుకు సంబంధించిన డ్రాఫ్ట్ ఊపిరి పోసుకుంది. బిల్లు విషయంలో రాష్ట్రాలకు ఉన్న అనుమానాలకు, సమస్యలకు అప్పటి ప్రభుత్వాలు సమాధానం చెప్పలేని స్థితిలో ఉండగా, ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలతో చర్చించి అందరికి ఆమోదయోగ్యంగా ఉండేలా ఈ బిల్లుకు మార్పులు చేర్పులు చేయడం ద్వారా అందరూ జి.ఎస్.టి బిల్లుకు స్వచ్ఛందంగా మద్దతు తెలుపుతున్నారు. ఈ జి.ఎస్.టి బిల్లు అమలులోకి వచ్చినట్లైతే ప్రతి వ్యాపారాన్ని కూడా ఆన్‌లైన్ చేయడం ద్వారా ఏ సంస్థ ఎంత వ్యాపారం చేస్తోంది, ఎంత మేరకు రుణాలకు అర్హులనే వివరాలు ఆన్‌లైన్ ద్వారా తెలుస్తున్నందున వ్యాపారులకు మరియు కంపెనీలకు ఎటువంటి వేధింపులు, ఆలస్యం, పక్షపాతం మరియు వివక్ష లేకుండా బ్యాంకుల ద్వారా సులభంగా రుణాలు లభించే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం చాలా మంది పన్నులు చెల్లించకుండా ఎగవేస్తున్నారు. ప్రస్తుతం పన్ను చెల్లింపుల విషయంలో అనేక అడ్డదారులు ఉన్నాయి. ఈ జి.ఎస్.టి బిల్లు అమలులోకి వచ్చినట్లైతే 90శాతం పన్ను ఎగవేతను అరికట్టి, రాష్ట్రాల మరియు దేశ ఆర్థిక వ్యవస్థను మెరుగుపరుచుకునే అవకాశం ఉంటుంది. ఈ విప్లవాత్మకమైన మార్పులో తెలంగాణ శాసనసభ్యులుగా మనందరం భాగస్వాములు కావడం సంతోషించాల్సిన విషయమని మనవి చేస్తున్నాను. 2017వ సంవత్సరం ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి జి.ఎస్.టిని అమలు చేయాలని కేంద్రప్రభుత్వం ఆలోచన చేస్తోంది. ఆర్థిక వ్యవస్థను సమీకృతం చేయడం ద్వారా దేశం మొత్తానికి ఏకీకృత పన్నుల విధానం, ఏకీకృత మార్కెట్ వ్యవస్థ ఈ జి.ఎస్.టి ద్వారా రాబోతుందని మనవి చేస్తున్నాను.

ఈ జి.ఎస్.టి బిల్లుని ప్రపంచంలోని 160 దేశాలు అమలు చేస్తున్నాయి. ఈ బిల్లుని అమలు చేయడం ద్వారా జి.ఎస్.టిని అమలు చేస్తున్న 160 దేశాల సరసన మన దేశం కూడా చేరబోతోందని మనవి చేస్తున్నాను. ఈ బిల్లు ద్వారా మన రాష్ట్రానికి జరిగే అనేక లాభాలను ముఖ్యమంత్రి గారు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం జి.ఎస్.టి అమలుకు స్పెషల్ ఐ.టి. ప్లాట్‌ఫామ్‌ని కూడా ఏర్పాటు చేయనుంది. ఈ కార్యక్రమం వల్ల అనేక మంది ఐ.టి. ఉద్యోగులకు లాభం జరిగే అవకాశం ఉంది. ప్రతి మండలంలో మరియు ప్రతి వ్యాపారి దగ్గర ఐ.టి. ప్రొఫెషనల్ ఉండాల్సిన అవసరం ఉంటుంది. ప్రతి ట్యాక్స్ పేయర్‌కు పాన్ లింక్డ్ జి.ఎస్.టి. ఐడెంటిఫికేషన్ నెంబర్‌ను కూడా ఏర్పాటు చేసే అవకాశం ఉంది. దీని వల్ల ప్రతి ఒక్కరికి మరియు

మన రాష్ట్రానికి మేలు జరిగే అవకాశం ఉంది. మన వ్యవస్థలో ఉన్న అనేక అడ్డంకులను అధిగమించి దేశ ఆర్థికవ్యవస్థను గాడిలో పెట్టడానికి ఈ బిల్లు ఉపయోగపడుతుందని మనవి చేస్తున్నాను. జి.ఎస్.టి బిల్లును ఆమోదించడం ఆర్థిక సంస్కరణల చరిత్రలో ఒక మైలు రాయిగా మిగిలిపోతుంది. ప్రతి వ్యాపారుడు జి.ఎస్.టి రిజిస్ట్రేషన్‌ను సులభంగా చేసుకోవచ్చు మరియు పన్ను చెల్లింపులను సులభంగా చెల్లించవచ్చు. మనం ఎంత ట్యాక్స్ కడితే ఎంత మేరకు రిఫండ్ వస్తుందనే విషయాన్ని గతంలో అధికారులు నిర్ణయించగా ప్రస్తుతం జి.ఎస్.టి ద్వారా ఎంత మేరకు రిఫండ్ వస్తుందనే విషయాన్ని ఆన్‌లైన్ ద్వారా మనమే తెలుసుకోవచ్చు మరియు ఈ విధానంలో రిఫండ్ కూడా సులభతరంగా ఉంది. మద్యం, ముడిచమురు, హైస్పీడ్ డీజిల్, పెట్రోల్, న్యాచురల్ గ్యాస్ మరియు విమాన ఇంధనం జీ.ఎస్.టి. పరిధిలో లేవు. చాలా రాష్ట్రాలు వీటిని జీ.ఎస్.టి.లో కలపడం వల్ల మాకు నష్టం కలుగుతుందని వ్యక్తం చేయగా కేంద్ర ప్రభుత్వం ఆ విషయాలను ఆలోచన చేసి పట్టింపులకు పోకుండా జిఎస్‌టి అమలు జరగాలని రాష్ట్రాల అభీష్టం మేరకు కేంద్ర ప్రభుత్వం తాత్కాలికంగా వాటిని కలపలేదు. జిఎస్‌టి విధానం వల్ల కొన్ని రాష్ట్రాలు నష్టం జరుగుతాయని ఆందోళన చెందడం జరిగింది. మన ఆర్థిక శాఖ మంత్రి గారు కూడా చెప్పారు. ఇంతకు ముందు ముఖ్యమంత్రి గారు చెప్పినట్లుగా నష్టం కలిగే రాష్ట్రాలకు 5 సంవత్సరాల వరకు రక్షణ కల్పించారు. జీ.ఎస్.టి. వల్ల రానున్న 5 సంవత్సరాల్లో రాష్ట్రాలకు వచ్చే ఆదాయంలో నష్టం కలిగితే ఆ నష్టాన్ని భర్తీ చేస్తామని వివిధ రాష్ట్రాలకు కేంద్రం హామీ ఇవ్వడం జరిగింది. నరేంద్ర మోదీ గారు గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రాష్ట్రాలకు కలిగే సమస్యలను అర్థం చేసుకున్నారు. 15 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నందున మోదీ గారికి రాష్ట్రాల సమస్యలు తెలుసు. ప్రధానమంత్రిగా ఆయన రాష్ట్రాల సమస్యలను అవగాహన చేసుకొని కేంద్రాన్ని, రాష్ట్రాలని, వినియోగదారులను, ఉత్పత్తిదారులను మరియు ప్రతిఒక్కరికి నష్టం కలగకుండా అందరికి ఆమోదయోగ్యంగా ఉండే విధంగా ఈ జి.ఎస్.టి బిల్లుని కేంద్ర ప్రభుత్వం రూపొందించింది.

ఈ జి.ఎస్.టి అమలు ద్వారా ఫార్మా రంగం, వాహనాలు, ట్రాన్స్‌పోర్ట్ వ్యవస్థ, ఎఫ్.ఎమ్.సి.జి, మీడియా, ఎంటర్‌టేన్‌మెంట్, సిమెంట్ పరిశ్రమ మొదలైన రంగాలు గణనీయమైన అభివృద్ధి చెందే అవకాశం ఉంటుంది. ఒక రాష్ట్రం నుంచి వస్తువులను వేరే రాష్ట్రానికి తీసుకెళ్లడానికి గణనీయమైన అవకాశాలు ఉంటాయి. ఈ రకమైన జి.ఎస్.టి. విధానం వల్ల దేశంలో ఉద్యోగ అవకాశాలు గణనీయంగా పెరగడంతోబాటుగా రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలు మరియు విదేశీ పెట్టుబడులు కూడా మెరుగుపడుతాయి. విదేశీ పెట్టుబడుదారులు మన దేశంలో పెట్టుబడులు పెట్టడానికి మన దగ్గర జి.ఎస్.టి. విధానం లేదనే అంశం ఒక సమస్యగా ఉంటోంది. కావున అలాంటి సమస్యకు ఈ విధానం ద్వారా జవాబు లభించనుంది. తెలంగాణ శాసనసభ ద్వారా ఈ బిల్లును మనమంతా ఏకగ్రీవంగా ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపించినట్లైతే దేశంలో ఆర్థిక పరమైన సంస్కరణల్లో మార్పులు జరుగుతాయి. అదే విధంగా కొత్తగా ఏర్పడిన తెలంగాణకు జి.ఎస్.టి. ద్వారా లాభం జరుగుతుంది. దేశంలో మన హైదరాబాద్ సర్వీస్ సెక్టార్‌లో అగ్రభాగాన ఉంది. రానున్న 10 సంవత్సరాల్లో దేశంలో హైదరాబాద్ నగరం సర్వీస్ సెక్టార్‌లో అగ్రభాగాన నిలిచే అవకాశం ఉన్నందున జి.ఎస్.టి. ద్వారా తెలంగాణకు లాభం జరుగుతుందని, తెలంగాణ అభివృద్ధికి జి.ఎస్.టి. లాభం చేకూర్చుతున్నందన ముఖ్యమంత్రి గారు ప్రవేశ పెట్టిన ఈ తీర్మానానికి మన తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదం తెలపాలని కోరుతూ తెలంగాణ భారతీయ జనతా పార్టీ శాఖ ద్వారా పూర్తి స్థాయిలో మద్దతు తెలియజేస్తున్నాము. రాజకీయాలకు అతీతంగా అందరూ ఈ బిల్లుని సమర్థించాలని, ఏకగ్రీవంగా ఆమోదించాలని శాసనసభ్యులందరికి మనవి చేస్తున్నాను. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మొదటిసారి ప్రవేశ పెట్టిన ఆర్థిక సంస్కరణలో అతి పెద్ద ఈ పన్నుల సంస్కరణల బిల్లును తెలంగాణ శాసన సభ్యులుగా మనమంత చర్చించి మన ద్వారా ఆమోదం పొందే అవకాశం లభించడాన్ని మనందరి అదృష్టంగా భావిస్తున్నాను.

11.50 ఉ. శ్రీ సండ్ర వెంకట వీరయ్య (సత్తుపల్లి): అధ్యక్షా, జి.ఎస్.టి. బిల్లును భారత పార్లమెంట్ ఆమోదించి తెలంగాణ శాసన సభ ఆమోదించే క్రమంలో ముఖ్యమంత్రి గారు ప్రవేశ పెట్టిన ఈ బిల్లుకు తెలుగు దేశం పార్టీ తరఫున సంపూర్ణ మద్దతును తెలియజేస్తున్నాము. ప్రధానంగా మన దేశ ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పుకు శ్రీకారం చుట్టి ఒకే దేశం, ఒకే మార్కెట్, ఒకే పన్ను విధానాన్ని తీసుకురావడం ద్వారా పన్ను ఎగవేతదారుల నుండి అవినీతిని తగ్గించడం కోసం వినియోగదారుడికి మేలు జరిగే విధంగా పెను మార్పుకు సంకేతంగా తీసుకువచ్చిన బిల్లును సంపూర్ణంగా ఆమోదించడమే కాకుండా భవిష్యత్తులో రాష్ట్రాల యొక్క ఆదాయానికి గండి పడకుండా మన యొక్క హక్కును కాపాడే విధంగా కేంద్రం వద్ద నుండి రావాల్సిన నిధుల విషయంలో ఇబ్బంది పడకుండా రాష్ట్రాల యొక్క హక్కును పరిరక్షించే విధంగా ఆర్థిక మంత్రులందరినీ ఇందులో సభ్యులుగా నియమించి నరేంద్ర మోది గారు తీసుకున్న నిర్ణయానికి అభినందనలు తెలియజేస్తున్నాను.

2003 సంవత్సరంలో శ్రీ వాజ్‌పేయి గారు ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు ప్రముఖ ఆర్థిక వేత్త పశ్చిమ బెంగాల్ ఆర్థిక మంత్రులు అసిన్‌దాస్ గుప్తా గారి ఆధ్వర్యంలో ఒక కమిటీని ఏర్పాటు చేసి జి.ఎస్.టి. బిల్లు మీద చర్చించడం జరిగింది. యుపిఏ ప్రభుత్వం వచ్చిన తరువాత చిదంబరం గారు జి.ఎస్.టి. బిల్లు ఆమోదానికి పెద్ద ఎత్తున కృషిచేసినప్పటికీ రాష్ట్రాల మధ్య ఉన్న అభ్యంతరాలు పరిశీలించి చివరికి చట్ట సవరణ కోసం ఆర్డినెన్స్‌గా ఉన్న జి.ఎస్.టి. బిల్లు అన్ని శాసన సభల ఆమోదం కోసం ముందుకు రావడం జరిగింది. ఏ ప్రభుత్వమైనా ప్రధానంగా ప్రజలను దృష్టిలో పెట్టుకుని పన్నులు వేయాల్సిన అవసరం ఉంది. సహేతుకంగా ప్రజలు భారం మోసే విధంగా మరియు హర్షించే విధంగా పన్నులు ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

గతంలో చిన్న తరహా పరిశ్రమలకు సంబంధించి రూ.5లక్షల లోపు టర్నోవర్ ఉన్న వారికి ఒక రకమైన పన్ను విధానం, రూ.5లక్షలకు పైబడి ఉన్న పెద్ద తరహా పరిశ్రమలకు ఒక రకమైన పన్ను విధానం ఉంది. కానీ, ఈరోజు ఒకే రకమైన పన్ను విధానం అమలు జరుపడం వలన చిన్న తరహా పరిశ్రమలు దెబ్బ తినే ప్రమాదం ఉంది. కాబట్టి చిన్న తరహా పరిశ్రమలు దెబ్బ తినకుండా చూడాలని ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. రాష్ట్రానికి సంబంధించి పెట్రోల్, డీజిల్ ట్యాక్స్‌లు ఉన్నాయి. దేశంలో ఎక్కడా లేని విధంగా హైదరాబాదులో పెట్రోలు ఉత్పత్తుల మీద పన్ను విధానం ఉంది. అవకాశం ఉంటే దానిని సమీక్షించాలని ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తూ జి.ఎస్.టి. బిల్లుకు సంపూర్ణమైన మద్దతును తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం): అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ప్రవేశ పెట్టిన జి.ఎస్.టి. బిల్లు 122వ రాజ్యాంగ సవరణ ద్వారా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా ఆమోదించాలని రాష్ట్రాలకు పంపడం జరిగింది. కానీ, ఈ బిల్లు వల్ల నష్టం ఏ విధంగా ఉంటుందనే విషయమై సి.పి.ఎం. పార్టీ జనరల్ సెక్రెటరీ శ్రీ సీతారాం ఏచూరి గారు రాజ్య సభలో అనేక సూచనలు చేశారు. అయినప్పటికీ రాజ్య సభలో ప్రభుత్వం బిల్లును ఆమోదింప చేసింది. కానీ, ఈ రోజు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల హక్కులు హరించే పద్ధతిని మనం చూశాము. జి.ఎస్.టి.కి సంబంధించి పార్లమెంట్‌లో చర్చ జరిగే సందర్భంలో ఏ విధమైన నష్టం ఉంటుందనేది సి.పి.ఎం. పార్టీ తరఫున ఆనాడు చెప్పాము. ఈ బిల్లు వల్ల జరిగే ఆర్థిక లోటును కేంద్ర ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశాము. ముఖ్యమంత్రి గారు ప్రవేశ పెట్టిన బిల్లులో కూడా మన రాష్ట్రానికి నష్టం జరగకుండా చూడాల్సిన అవసరం ఉంది. సమయం కాకపోయినప్పటికీ ఒక విషయం సభ దృష్టికి తీసుకువస్తున్నాను. విభజన చేసినప్పుడు, నిర్ణయాలు తీసుకున్నప్పుడు కేంద్రం తీరు ఒక విధంగా ఉంటుంది. తరువాత అమలు జరిగే సందర్భంలో ఒక తీరు ఉంటుంది. ఆనాడు ఆంధ్ర ప్రదేశ్‌లో కలుపబడిన నా నియోజక వర్గంలోని నాలుగు మండలాల్లో విద్య, ఉపాధి, ఉద్యోగం, సంక్షేమం వంటి కార్యక్రమాలు ఏవీ జరగలేదు. కేంద్ర ప్రభుత్వం గాని, ఆ రాష్ట్ర ప్రభుత్వం గాని ప్రయత్నం చేయలేదు. మన రాష్ట్ర ప్రభుత్వం కొంత ప్రయత్నం చేసినప్పటికీ సఫలం కాలేదు. 'వ్యాట్' వలన మన రాష్ట్రానికి రూ.40వేల కోట్ల ఆదాయం వచ్చే పరిస్థితులు ఉన్నాయి. సేవా పన్నుల వలన నష్టం జరిగే అవకాశం ఉంది. కాబట్టి, వెంటనే దీనిని పునః పరిశీలించాల్సిన అవసరం ఉందని సి.పి.ఎమ్. పార్టీ తరఫున కోరుతున్నాను. జిఎస్‌టి వలన రాష్ట్రానికి ఎలాంటి నష్టం జరిగినా పార్టీ తరఫున మేము అంగీకరించము. ఈ బిల్లును ఆమోదించే కంటే ముందు రాష్ట్ర ప్రయోజనాలకు చట్టబద్ధమైన రక్షణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ప్రవేశ పెట్టిన ఈ బిల్లు పేద ప్రజలకు భారం కాకుండా సంపన్నుల మీద భారం ఉండే విధంగా ఉండాలని కోరుతున్నాను. పెట్రోల్ డీజిల్‌కి సంబంధించి హైదరాబాద్‌లో ఒక రేటు ఉంది, మారు మూల ప్రాంతాల్లో ఒక రేటు ఉంది. దూరాభారం పేరుతో ప్రజల మీద భారం మోపే పరిస్థితి లేకుండా ఉండడానికి కట్టుదిట్టమైన రక్షణ చర్యలు తీసుకోవాలని, బిల్లును ఆమోదించేటప్పుడు మన రాష్ట్ర ప్రయోజనాలకు నష్టం లేకుండా ఉండే విధంగా ఉండాలి. 'వ్యాట్' వలన మన రాష్ట్రం ఎంత నష్టపోయిందనేది రాష్ట్ర ఆర్థిక మంత్రి గారు చెప్పినట్టుగా పత్రికల్లో కూడా చూశాము. విడిపోయిన తెలంగాణ రాష్ట్రానికి ఎలాంటి నష్టం లేకుండా ఉండే విధంగా ఉండాలని సిపిఎం పార్టీ తరఫున కోరుతున్నాను.

శ్రీ వి.శ్రీనివాస గౌడ్ (మహబూబ్‌నగర్): అధ్యక్షా, ఈ రోజు ప్రవేశ పెట్టిన తీర్మానం తెలంగాణ రాష్ట్రం ఆర్థికంగా అభివృద్ధి కావడానికి భారత దేశ ప్రభుత్వం తీసుకున్న ఒక విప్లవాత్మకమైన చట్టానికి మంచి జరుగుతున్న తరుణంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి గారు శాసన సభలో బిల్లు ప్రవేశ పెట్టినందుకు వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ, తీర్మానాన్ని మా పార్టీ తరఫున బల పరుస్తున్నాను. దేశంలో ఉన్నటువంటి దాదాపు 50శాతం రాష్ట్రాల ఆమోదం తీర్మానానికి అవసరం గనుక అందులో మన రాష్ట్రం అగ్ర భాగంలో ఉన్నందుకు సంతోషిస్తున్నాను. సర్వీసు ట్యాక్స్‌కు అనుసంధామైనటువంటి ఐటి మరియు సర్వీస్ సెక్టార్‌కు గత

సంవత్సరం 36శాతం రాష్ట్ర అభివృద్ధి రేటుగా ఉంది. గతంలో సర్వీసు ట్యాక్స్ వల్ల రాష్ట్రాలకు ఆదాయం లేదు.

12.00 ప. ఈ బిల్లు ద్వారా యాభై శాతం ఆదాయం వచ్చే అవకాశం ఉంది. కనుక జి.ఎస్.టి బిల్లు ద్వారా రాష్ట్రాల యొక్క ఆర్థికాభివృద్ధి పెరగడమే కాకుండా, వినియోగదారునికి పన్ను విధించే వారికి డైరెక్ట్‌గా సంబంధం లేకుండా పన్ను విధించే అధికారాలున్నాయి. కనుక కర్షన్ లేకుండా, పారదర్శకంగా, వినియోగదారునికి లాభము చేకూర్చే విధంగా మరియు ప్రజలకు మేలు జరిగే విధంగా, దేశం అంతా ఒకటే అనే విధంగా ఒకే దేశం, ఒకే చట్టం అనే విధంగా అన్ని రాష్ట్రాల్లో అనేక రకాలుగా ఆర్థికాభివృద్ధిని పెంచే అవకాశం ఉంది. కనుక ముఖ్యమంత్రి గారు ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని మనస్ఫూర్తిగా బలపరుస్తున్నాను.

శ్రీ చెన్నమనేని రమేష్ (వేములవాడ): అధ్యక్షా, పార్లమెంట్‌లో ఏకగ్రీవంగా ఆమోదం పొందిన ఈ బిల్లు భారతదేశ ఆర్థికాభివృద్ధి సంస్కరణల్లో భాగంగా దీనిని ఒక మైలు రాయి అని అన్ని రాజకీయ పార్టీలు చెప్పడం జరిగింది. 29వ రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం రెండు సంవత్సరాల్లోనే అన్ని రంగాల్లో గణనీయమైన సంస్కరణలు తీసుకువచ్చి భారతదేశంలో ముందుకు వెళుతున్న సందర్భంలో ఈ బిల్లు ఆమోదం కోసం ముఖ్యమంత్రి గారు ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని టి.ఆర్.ఎస్ పార్టీ తరుపు నుంచి సంపూర్ణంగా బలపరుస్తున్నాను. ఈ బిల్లు తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి దోహదపడుతుందని నమ్ముతున్నాను. బిల్లుకు సంబంధించిన విధివిధానాల గురించి ఈటల రాజేందర్‌గారు రాష్ట్రానికి సంబంధించిన విషయాలను ప్రస్థావనకు తెచ్చారు. కనుక వాటన్నిటినీ రాబోయే కాలంలో ఈ బిల్లులోని చట్టం యొక్క పరిణామాలను క్షుణ్ణంగా అధ్యయనం చేయించి, వాటిని తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి అనుగుణంగా అన్ని చర్యలు తీసుకుంటామని, ఎటువంటి అనుమానాలు లేకుండా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకు వెళుతుందని ముఖ్యమంత్రి గారు చెప్పడం శుభసూచకం. టి.ఆర్.ఎస్ పార్టీ తరుపు నుంచి సంపూర్ణంగా ఈ బిల్లును బలపరుస్తున్నాను. మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు హృదయ పూర్వక ధన్యవాదములు తెలుపుతున్నాను.

శ్రీ సోమారపు సత్యనారాయణ (రామగుండం): అధ్యక్షా, గతంలో చాలా సంవత్సరాలుగా అప్పటి కేంద్ర ప్రభుత్వ పాలనలో ఉన్న ప్రభుత్వాలు జి.ఎస్.టి. బిల్లును తీసుకురావాలని, ఒక దేశానికి ఒకే ట్యాక్స్ ఉండాలని, ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా రాష్ట్రాల్లో విభేదాలు రాకుండా ఉండే విధంగా చేసేందుకు బిల్లును పెట్టారు. గతంలో పాండిచేరిలో ట్యాక్స్ తక్కువ కనుక కార్లు, జనరేటర్స్ అక్కడ కొని తెచ్చుకునే వారు. కన్జ్యూమర్స్ ఇక్కడ ఉన్నా కూడా వేరే ప్రాంతాలకు వెళ్లి వస్తువులను కొనే దుస్థితిని ఇంత కాలం చూశాము. కనుక అన్ని రాష్ట్రాల్లో ఒకే ట్యాక్స్ విధానం ఉండాలని, అందరికి ఆమోద యోగ్యంగా ఉండే విధంగా ట్యాక్స్ విధానాన్ని ప్రవేశ పెట్టడానికి చర్యలు తీసుకోవడం జరిగింది. చిన్న పరిశ్రమల వారు ట్యాక్స్‌ల కోసం వాడే పుస్తకాల్లో, మరియు వాటిని నిర్వహించుటలో ఇబ్బందులు పడేవారు. కనుక అటువంటి ఇబ్బందులు ఈ బిల్లు ద్వారా తొలుగుతాయి. ఇన్‌కమ్ ట్యాక్స్ మినహాయించి, దాదాపు 16 నుంచి 17 రకాల ట్యాక్స్‌లున్న వాటిని ఒక తాటిపై తేవడానికి, ఒకే విధానంతో ట్యాక్స్‌ను విధించడం వల్ల ప్రభుత్వానికి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఉండే విధంగా ఈ విధానాన్ని తీసుకువస్తున్నారు. వేరు వేరు విధాల ట్యాక్స్‌లు ఉన్నప్పుడు వాటిని ఇంప్లిమెంట్ చేయడంలో భాగంగా రూల్స్‌లో వెరియేషన్స్ వల్ల ఎంటర్‌ప్రెన్యూర్స్ ఇబ్బందులు పడడం గతంలో చూశాము. కనుక డిపార్ట్‌మెంట్ల ద్వారా ప్రజలకు ఇబ్బందులు రావడం తగ్గించుకోవచ్చు. ఎక్కువ శాఖలను, అధికారులను వీటి కోసం నియమించడం రాష్ట్రానికి భారమవుతుంది, కనుక ఒకే శాఖకు ఈ విధానం పెట్టడం వల్ల భారం తగ్గే అవకాశాలున్నాయి. ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి గూడ్స్ వెళ్లే ఐ.జి.ఎస్.టి. విధానాన్ని ప్రోత్సహించి రాష్ట్రాలకు రావలసిన వాటాను నిర్ణయించే విధానాన్ని కౌన్సిల్ ద్వారా చేసుకునే అవకాశం కల్పించడం జరుగుతుంది. కానీ దీనిలో కొన్ని ఇబ్బందులున్నాయి. మునుపు కొన్ని సౌకర్యాలు ఉండేవి. స్మాల్ ట్రేడర్స్, స్మాల్ ఎంటర్‌ప్రెన్యూర్స్‌కు రాయితీ ఉండేవి. రు.5లక్షల లోపు గూడ్స్ అమ్మేవారికి ఛార్జీలు ఉండకపోయేవి. రు.5లక్షల నుంచి రు.20 లక్షలు వరకు టర్నోవర్ గల పరిశ్రమలు నడిపేవారికి కేవలం ఒక శాతం మాత్రమే ట్యాక్స్ ఉండేది. రు. 20లక్షల టర్నోవర్ పైబడిన వారికి వివిధ రకాల వ్యాట్‌లో భాగంగా 5 నుంచి 14శాతం వరకు వేరు వేరుగా ట్యాక్స్‌ల విధానం ఉండేది. కానీ జి.ఎస్.టిని ప్రవేశ పెట్టడం వల్ల ఈ విధానాన్ని అమలు పరచే విధానం ఉండదు, కనుక జి.ఎస్.టిని పొందుపరిచినప్పుడే స్మాల్ ట్రేడర్స్, స్మాల్ ఎంటర్‌ప్రెన్యూర్స్‌ను ట్యాక్స్ నుంచి మినహాయించే ప్రొవిజన్ గురించి చర్చించుకుంటే బాగుంటుందని తెలియజేస్తున్నాను.

12.10 ప. మరొక ముఖ్యమైన విషయం ఏమంటే ఈ రోజు మిగతా ట్యాక్స్‌లన్నీ పోవడం వలన ఇంతకు ముందు కొంతమందికి ఎక్సైజ్ డ్యూటీ మినహాయింపు ఉండేది. వారికి రూ. 1.5కోట్లు దాటిన తర్వాతనే ఎక్సైజ్ డ్యూటీ పడేది. ఎక్సైజ్ డ్యూటీని ఈ జి.ఎస్.టి.లో పొందుపరుస్తున్నారు కాబట్టి క్రింద ఉన్నవారికి బెనిఫిట్ దొరకడం

లేదు కనుక ఏ రకంగా వాళ్లకు ఆ లాభం చేకూర్చాలో కౌన్సిల్ ట్యాక్స్ విధానాలను నిర్ణయించేటప్పుడు ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకోవాలని తెలియజేస్తూ, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన బిల్లును అందరూ కూడా ఏకగ్రీవంగా ఆమోదించి మన రాష్ట్రం నుంచి పంపాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

جناب محمد معظم خان (Janab Mohd.Moazam Khan): اسپیکر صاحب! تلنگانہ کے چیف منسٹر صاحب کی جانب سے آج اس اسمبلی میں جو resolution پیش کیا گیا ہے، مجلس اتحاد المسلمین کی جانب سے اس کے بارے میں کچھ points رکھنا چاہ رہا ہوں۔ جو جی ایس ٹی بل ہے۔۔۔

After GST implementation the Central Tax and State Tax like Service Tax, VAT, Entertainment Tax etc., are to be included in the Act. Presently in Telangana State what is the amount of Central Tax? What is the State's Share in the Central Tax? After clubbing all the above Central Taxes, what is the share of State Government? What is the Central rate of GST? What is the State rate of GST? What is the loss for the State of Telangana in tax collection? How much amount the Central Government would compensate? The commodities like petroleum products are not included in the GST. Whether they will be included in GST? After GST implementation, what is the tax burden on the common man? Whether the State's cash increases or decreases? Presently FRBM is 3.25 per cent. I request to enhance FRBM to 3.5 per cent.

آج تلنگانہ کے چیف منسٹر صاحب کی جانب سے جو resolution پیش کیا گیا ہے، مجلس اتحاد المسلمین اس resolution کی تائید کرتی ہے۔

Thank you Sir,

MR. SPEAKER: Now, the question is:

"That this House ratifies the amendment to the Constitution of India failing within the purview of clauses (b) and (c) of the proviso to clause (2) of article 368, proposed to be made by the Constitution (One Hundred and Twenty-second Amendment) Bill, 2014, as passed by both the Houses of Parliament."

(PAUSE)

The Resolution is adopted unanimously.

శ్రీ కె.చంద్రశేఖర్ రావు : అధ్యక్షా, దేశం యొక్క దీర్ఘకాలిక ప్రయోజనాలు లక్ష్యంగా పెట్టుకొని కేంద్రప్రభుత్వం చేపట్టిన ఒక గొప్ప ఆర్థికసంస్కరణ ఈ జి.ఎస్.టి. అనే విషయం ఈ రోజు దేశం అంతా భావిస్తున్నది. అంతర్జాతీయంగా కూడా ఈ విధానం జరుగుతున్నది. సభ్యులకు ఏమైనా రాజ్యాంగపరమైనటువంటి సందేహాలు వస్తే వారి సందేహాలు ఇక్కడే నివృత్తి జరగాలని చట్టపరంగా అవసరాన్ని బట్టి మన సభలో సభ్యులుగా ఉండేటువంటి అడ్వకేట్ జనరల్ గారిని ఇక్కడికి రప్పించమని నేను స్పీకర్ గారిని కోరాను. వారు కూడా సభలో ఉన్నారు. సభ్యులు తమ అభిప్రాయాలను ఎటువంటి సందేహాలు లేకుండా చెప్పారు. మజ్లీస్‌కు సంబంధించిన సభ్యులు కొన్ని ప్రశ్నలు అడిగారు.

میں آپ لوگوں کو ایک ہی بات بتانا چاہتا ہوں کہ جتنا بھی ہمارا نقصان ہوگا، اگر نقصان ہوتا ہے تو مرکزی حکومت اس ایکٹ کے تحت صاف طور پر کہہ رہی ہے کہ اس کی پوری بھرتی مرکز کی طرف سے ہم کو ملے گی۔ اس میں فکر کرنے کی ضرورت نہیں ہے۔ پانچ سال تک سہولت ہے۔ اس کے بعد review ہوگا۔ اس میں شک کرنے کی کوئی ضرورت نہیں ہے۔

సభ్యులు చాలా రకాలుగా వారి అభిప్రాయాలు చెబుతూ ఏకగ్రీవంగా ఈ తీర్మానాన్ని చేయడమనేది మంచి సాంప్రదాయం. ఒక మంచి నిర్ణయాన్ని తీసుకోవడం జరుగుతున్నప్పుడు అభినందించడం మంచి సంస్కారం క్రిందకు వస్తుంది. ఈ రోజు తెలంగాణ శాసనసభ యొక్క ఔన్నత్యాన్ని పెంపొందించడానికి సందర్భోచితంగా ఏకోన్ముఖంగా వ్యవహరించేటటువంటి సంస్కారం తెలంగాణ శాసనసభకు ఉందనేటటువంటి ఒక మంచి సాంప్రదాయాన్ని నెలకొల్పినందుకు నా పక్షాన, ప్రభుత్వ పక్షాన సభ్యులందరికి నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. సున్నం రాజయ్యగారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అభిప్రాయం చెప్పేటప్పుడు ఒక మాట, ఆచరణలోకి వచ్చేటప్పటికి మరొక మాట ఉంటుందని అన్నారు. చిన్నారెడ్డిగారు, కిషన్ రెడ్డిగారు చాలా సుదీర్ఘంగా జాతీయ అంతర్జాతీయ ట్రెండ్స్ గురించి చాలా చక్కగా వివరించినందుకు నేను సంతోషిస్తున్నాను. రాజయ్య గారు చెప్పినటువంటి భయం దేశంలో ప్రివేల్ అవుతున్నది. అందువలనే సుమారు15 సంవత్సరాల నుంచి బిల్లు ఆగిపోయి ఉన్నది. అందుకు కారణం ఏమంటే 2007లో 4శాతం సెంట్రల్ సేల్స్ టాక్స్‌ని 2శాతం తగ్గించమని, కాంపెన్సేట్ చేస్తామని అప్పటి ప్రభుత్వం చెప్పింది. అప్పుడు రాష్ట్రాలన్ని 2శాతం చేసిన తర్వాత వాళ్లు కాంపెన్సేట్ చేయలేదు. తద్వారా ఆనాటి ప్రభుత్వాలు మాట తప్పినందున తెలంగాణ రాష్ట్రానికి రావలసిన బకాయిలు రూ.10440కోట్లు. జి.ఎస్.టి. విషయంలో చర్చోపచర్చలు జరిగినప్పుడు నేను ఈనాటి ప్రధానమంత్రిగారిని, ఆర్థికమంత్రిగారిని కలిసి గతంలో జరిగిందేదో జరిగింది మీరైనా రిలీజ్ చేయండని అడిగాను. ప్రభుత్వం మారినంతమాత్రాన ప్రాసెస్ మారదు కదా. Government is a Continuous Process అని అంటే ఈ ప్రభుత్వం రిలీజ్ చేసింది. ఇప్పటివరకు దాదాపు రూ.1700కోట్లు రావడం జరిగింది.

ఈ ప్రభుత్వం చేస్తుందన్న విశ్వాసం రాష్ట్రాల్లో వచ్చింది కాబట్టి ఈ రోజు జి.ఎస్.టి. పాస్ కావడానికి మార్గం సుగమం అయిందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. బిల్లులోనే 5 సంవత్సరాలు కంప్లీట్ కాంపెన్సేట్ చేస్తామని పొందుపరుస్తున్నారు కాబట్టి ఎవరూ బాధపడవలసినటువంటి అవసరం లేదు. ఏమైనప్పటికి ఈ రోజు శాసనసభ ఉదాత్తమైన రీతిలో వ్యవహరించి ఏకగ్రీవంగా ఈ తీర్మానాన్ని ఆమోదించి మంచి సాంప్రదాయాన్ని నెలకొల్పినందుకు మరొక్కసారి నా పక్షాన సభ్యులందరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

MR. SPEAKER: The Business Advisory Committee will meet during Tea Break. I request all the Members of BAC to come to my Chambers. Now the House is adjourned for half-an-hour for Tea.

(The House then adjourned at 12.18 Noon)

1.30 మ.

'(The House re-assembled at 1.34 P.M of the Clock of the House and the Hon'ble Speaker was in the Chair.)

MR. SPEAKER: Please resume your seats.

## ప్రభుత్వ బిల్లులు

### 1. 2016, తెలంగాణ పన్ను విధించు శాసనముల (స్పష్టీకరణ మరియు ముందస్తు రూలింగులకై రాష్ట్ర స్థాయి ప్రాధికారమును ఏర్పాటు చేయుటకై వీలు కల్పించు) (సవరణ) బిల్లు

**(ప్రతిపాదించబడినది)**

(1) The Telangana Taxing Statutes (Providing for constitution of State Level Authority for Clarification and Advance Rulings) (Amendment) Bill, 2016:

SRI T. HARISH RAO(Minister for Irrigation, Marketing & Legislative Affairs ): Sir, On behalf of Chief Minister, I beg to move:

"That leave be granted to introduce the Telangana Taxing Statutes (Providing for Constitution of State Level Authority for Clarification and Advance Rulings)(Amendment) Bill, 2016."

MR. SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Telangana Taxing Statutes (Providing for Constitution of State Level Authority for Clarification and Advance Rulings)(Amendment) Bill, 2016."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

### 2. 2016, సైబరాబాదు (మహానగర ప్రాంత) పోలీసు (సవరణ) బిల్లు (ప్రతిపాదించబడినది)

(2) The Cyberabad (Metropolitan Area) Police (Amendment) Bill, 2016:

SRI NAINI NARSIMHA REDDY(Minister for Home): Sir, I beg to move:

"That leave be granted to introduce the Cyberabad (Metropolitan Area) Police (Amendment) Bill, 2016."

MR. SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Cyberabad (Metropolitan Area) Police (Amendment) Bill, 2016."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

### 3. 2016, తెలంగాణ ధార్మిక మరియు హిందూ మత సంస్థల మరియు ధర్మాదాయముల (సవరణ) బిల్లు (ప్రతిపాదించబడినది)

(3) The Telangana Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 2016:

SRI A. INDRA KARAN REDDY (Minister for Housing, Law And Endowments ): Sir, I beg to move:

"That leave be granted to introduce the Telangana Charitable and Hindu Religious Institutions and Endowments Amendment) Bill, 2016."

MR. SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Telangana Charitable and Hindu Religious Institutions and Endowments Amendment) Bill, 2016."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

SRI T. HARISH RAO: Sir, I beg to move:

"That under Rule 258 of the Rules of Procedure and Conduct of the Business in the Telangana Legislative Assembly Rules 97 and 98 of the Rules may be suspended in their application to the Three Government Bills listed in the Agenda of today, the 30th August, 2016 for introduction."

MR. SPEAKER: Motion moved. The question is:

"That under Rule 258 of the Rules of Procedure and Conduct of the Business in the Telangana Legislative Assembly Rules 97 and 98 of the Rules may be suspended in their application to the Three Government Bills listed in the Agenda of today, the 30th August, 2016 for introduction."

(Pause)

The motion was adopted and the Rules 97 and 98 were suspended in respect of those three Government Bills.

## ప్రభుత్వ బిల్లులు

### 1. 2016, తెలంగాణ పన్ను విధించు శాసనములు (స్పష్టీకరణ మరియు ముందస్తు రూలింగులకై రాష్ట్ర స్థాయి ప్రాధికారమును ఏర్పాటు చేయుటకై వీలు కల్పించు) (సవరణ) బిల్లు

**(ఆమోదించబడినది)**

(1) The Telangana Taxing Statutes (Providing for Constitution of State Level Authority for Clarification and Advance Rulings) (Amendment) Bill, 2016:

SRI T. HARISH RAO: Sir, I beg to move:

"That the Telangana Taxing Statutes (Providing for Constitution of State Level Authority for Clarification and Advance Rulings) (Amendment) Bill, 2016 be taken into consideration."

MR. SPEAKER: Motion moved. Discussion on the Bill.

శ్రీ టి. హరీష్‌రావు: అధ్యక్షా, గతంలో రాష్ట్రప్రభుత్వం 2005లో వ్యాట్‌ను తీసుకువచ్చినప్పుడు స్టేట్ లెవెల్ అథారిటి ఫర్ క్లారిఫికేషన్స్ అండ్ అడ్వాన్స్ రూలింగ్‌ను చట్టంలో పొందుపరచుకున్నాము. అటువంటి చట్టం మిగతా వాటిలో లేకపోవడం వల్ల వ్యాపారస్తులకు కొంత ఇబ్బంది జరుగుతోంది. 2005 వ్యాట్ చట్టంలో ఏ ప్రొవిజన్ పెట్టుకోవడం జరిగిందో అలాంటి దానిని మన రాష్ట్రంలో ఉండేటువంటి మిగతా చట్టాలలో కూడా పొందుపరిచే విధానాన్ని తీసుకురావడం కోసం ఈ బిల్లు ఉద్దేశించబడింది. ఇది ముఖ్యంగా వినోదపు పన్ను చట్టం, లగ్జరీ యాక్ట్, హార్స్ రేస్ బెట్టింగ్, ఎంట్రీ ట్యాక్స్, రూరల్ డెవలప్‌మెంట్ సెస్, ప్రొఫెషనల్ ట్యాక్స్‌లలో ఈ ప్రొవిజన్ పెట్టుకుంటున్నాము. ముఖ్యంగా స్టేట్ లెవెల్ అథారిటీ అనేది ఒక అడిషనల్ కమీషనర్, జాయింట్ కమీషనర్ స్థాయికి తగ్గకుండా పై స్థాయి అధికారులతో స్టేట్ లెవెల్ అథారిటీ అనే దానిని ఏర్పాటు చేసుకుంటాము. ముఖ్యంగా ఈ అథారిటీ ఎందుకంటే పన్ను చెల్లించవలసిన వారు ఎవరైనా తమ అనుమానాలను నివృత్తి చేసుకోవడానికి, క్లారిఫికేషన్లు నివృత్తి కోసం పన్ను చెల్లించే ముందు ఆయా విధి విధానాలను తెలుసుకొని పన్ను చెల్లించడం వల్ల లీగల్ కాంప్లికేషన్లు రాకుండా ఉంటాయి. డిపార్ట్‌మెంట్‌కు ప్రభుత్వానికి చట్టపరమైన ఇబ్బందులు లేకుండా పన్ను చెల్లింపుదారులకు సులువైన విధి విధానాలు ఏర్పరిచాము. వాటికి సంబంధించి పూర్తి స్థాయి స్పష్టత ఇవ్వడంలో ఈ స్టేట్ లెవెల్ అథారిటీ పని చేస్తుంది. ఈ అథారిటీ వ్యాట్‌లో ఉంది. వ్యాట్ బయట ఉండే ఆరింటికి కూడా అదే విధమైన అవకాశాన్ని కల్పించడానికి ఈ బిల్లు ఉద్దేశించబడింది. గౌరవ సభ్యులందరూ దీనిని ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతున్నాను.

MR. SPEAKER: The question is:

"That the Telangana Taxing Statutes (Providing for Constitution of State Level Authority for Clarification and Advance Rulings) (Amendment) Bill, 2016 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

<u>CLAUSES</u>

MR. SPEAKER: The question is:

"That Clauses 2 to 9, Clause 1, Enacting Formula and Short Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 2 to 9, Clause 1, Enacting Formula and Short Title were added to the Bill.

SRI T. HARISH RAO: Sir, I beg to move:

"That the Telangana Taxing Statutes (Providing for Constitution of State Level Authority for Clarification and Advance Rulings) (Amendment) Bill, 2016 be passed."

MR. SPEAKER: Motion moved. The question is:

"That the Telangana Taxing Statutes (Providing for Constitution of State Level Authority for

Clarification and Advance Rulings) (Amendment) Bill, 2016 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

## 2. 2016, సైబరాబాదు (మహానగర ప్రాంత) పోలీసు (సవరణ) బిల్లు (ఆమోదించబడినది)

(2) The Cyberabad (Metropolitan Area) Police (Amendment) Bill, 2016:

SRI NAINI NARSIMHA REDDY: Sir, I beg to move:

"That the Cyberabad (Metropolitan Area) Police (Amendment) Bill, 2016 be taken into consideration."

MR. SPEAKER: Motion moved. The question is:

"That the Cyberabad (Metropolitan Area) Police (Amendment) Bill, 2016 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

CLAUSES

MR. SPEAKER: The question is:

"That Clauses 2 to 8, Clause 1, Enacting Formula and Short Title do stand part of the Bill. "

(Pause)

The motion was adopted and Clauses 2 to 8, Clause 1, Enacting Formula and Short Title were added to the Bill.

1.40 మ. శ్రీ టి. రామ్మోహన్ రెడ్డి (పరిగి) : అధ్యక్షా, సైబరాబాద్ మహానగర ప్రాంత పోలీస్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన బిల్లుపై మాట్లాడానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. రంగారెడ్డి జిల్లాలోని వికారాబాద్, తాండూర్, పరిగి, చేవెళ్ల వంటి నాలుగు నియోజకవర్గాలతో ప్రభుత్వం డ్రాఫ్ట్ జిల్లాగా ఏర్పాటు చేయడం జరిగింది. అందులో, ఈ సైబరాబాద్ కమీషనరేట్‌ను చేవెళ్లవరకూ విస్తరిస్తున్నామనే మాట గురించి అల్‌రెడీ పత్రికలలో రావడం జరిగింది. మా గ్రామీణ ప్రాంతానికి సంబంధించి ఎస్.పీ. కార్యాలయం వికారాబాద్‌లో ఉంది. సైబరాబాద్ లిమిట్స్‌కి సంబంధించి కమీషనరేట్‌ను వికారాబాద్, చెవెళ్ల నియోజకవర్గాలలో కాకుండా గ్రామీణ ప్రాంతంలో ఉంటే పరిపాలన బాగుంటుంది. ఎస్పీలు, మిగతా అధికారులు పనిచేయడానికి అవకాశం ఉంటుంది. మూడు నియోజకవర్గాలకు ఎస్పీ కార్యాలయం వికారాబాద్‌లో ఉంటే పనిచేయడం కష్టం అవుతుంది.

శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ (ఉప్పల్): అధ్యక్షా, హోం మంత్రి గారు ప్రవేశపెట్టిన ఈ బిల్లుకు సంబంధించిన అంశాలను పరిశీలిస్తే, చాలా ఆదరాబాదరాగా ఈ బిల్లును ప్రవేశపెట్టారని భావించవలసి వస్తుంది. ఒకవైపు రాష్ట్రప్రభుత్వం జిల్లాల పునర్వ్యవస్థీకరణ అంశాన్ని చేపట్టి రంగారెడ్డి జిల్లాను మూడు జిల్లాలుగా మార్చాలని ముసాయిదాను రిలీజ్ చేసి ప్రజల అభిప్రాయాలను సేకరిస్తున్న సమయంలో సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్‌కి సంబంధించిన బిల్లును గురించి పునరాలోచించాలని ఈ సందర్భంగా కోరుతున్నాను. గతంలో సైబరాబాద్ లిమిట్స్ అని ఏర్పాటు చేసి, రంగారెడ్డి రూరల్ ప్రాంతాన్ని చేర్చారు. దాంట్లో ఇప్పుడు మళ్లీ మార్పులుచేర్పులు చేసి ఈస్ట్, వెస్ట్ అని చెప్పి కమీషనరేట్‌లుగా చేస్తున్న విషయాన్ని మనం చూస్తున్నాము. జిల్లాల పునర్వ్యవస్థీకరణ చేస్తున్నప్పుడు పోలీసు వ్యవస్థకు సంబంధించి కూడా పునర్వ్యవస్థీకరణ జరగాలి. నా ఉప్పల్ నియోజకవర్గం ముగ్గురు ఏసీపీల పరిధిలో ఉంది. సిటీపోలీస్ వ్యవస్థ కాచీగూడ ఏసీపి, అల్వాల్ ఏసీపి, మల్కాజ్‌గిరి ఏసీపి పరిధుల్లో ఉంది. ఈ రకమైన పరిస్థితి మనకు కనబడుతుంది. కొత్త రాష్ట్రం ఏర్పడింది. కొత్తగా జిల్లాల ముసాయిదాను విడుదల చేసుకున్నాము. ఈ నేపథ్యంలో ఇతర శాఖలకు సంబంధించి అంటే, సివిల్‌సప్లైస్, హోమ్‌శాఖ అదే విధంగా మిగతా శాఖలకు సంబంధించి కూడా ఒక జిల్లాను కేంద్రంగా చేస్తూ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లయితే ప్రజలకు ఉపయోగపడుతుంది. ప్రతి నియోజకవర్గం ఒక ఏసీపి పరిధిలోకి వచ్చేటట్లు చూడాలి. ఇది తొందరబాటు చర్యగా పరిగణిస్తున్నాను. దీనిని మళ్లీ ప్రభుత్వం పునః పరిశీలించాలి. కొత్త జిల్లాల ప్రకారం ఈ పోలీస్ వ్యవస్థను నిర్మాణం చేస్తే బాగుంటుంది. ఆ విధంగా కాకుండా కొత్త ప్రతిపాదనతో ముందుకు వస్తున్న నేపథ్యంలో ఈ విషయమై కచ్చితంగా పున: పరిశీలించాలని మీ ద్వారా హోం మినిస్టర్ గారిని కోరుకుంటున్నాను.

శ్రీ ఏ. రేవంత్ రెడ్డి (కొడంగల్): అధ్యక్షా, జీ.ఎస్.టి. బిల్లును ఆమోదించడానికి ప్రత్యేక అసెంబ్లీ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు ముఖ్యమంత్రి గారు చెప్పడం జరిగింది. ఈనాడు ఈ బిల్లులను ప్రవేశపెట్టారు. తొందరలోనే శాసనసభ సమావేశాలున్నాయి కాబట్టి ఆ సమావేశాలలో ఈ బిల్లులపై చర్చించడానికి అవకాశం ఇచ్చినట్లయితే పూర్తి స్థాయిలో ప్రభుత్వానికి ఇందులో ఉన్న లోటుపాట్లు గురించి, వాటిని సవరించుకోడానికి సలహాలు, సూచనలు సహేతుకంగా రాష్ట్రప్రభుత్వానికి చెప్పేవాళ్లము. ఈ

బిజినెస్‌ను ఈరోజు కంప్లీట్‌చేయ్యాలన్నారు కాబట్టి రాష్ట్రప్రభుత్వానికి రెండు అంశాలపైన ప్రధానంగా సూచనలు చేయదలచుకున్నాను. ఎండోమెంట్స్‌కి సంబంధించి ఆదాయాన్ని బట్టి సభ్యుల సంఖ్యను పెంచాలని అన్నారు. రాష్ట్రంలో చాలా ప్రాంతాలలోని దేవాలయాలలో ప్రవేశాలకు సంబంధించి వివక్ష కొనసాగుతున్న విషయమై చాలా కేసులు రిజిస్టర్ అవుతున్నాయి. సభ్యుల విషయానికి సంబంధించి సభ్యుల నంబర్‌ను పెంచడం కాకుండా .......

శ్రీ టి. హరీష్‌రావు : అధ్యక్షా, హోం శాఖ బిల్లు గురించి మాట్లాడుకుంటున్నాము. వారు వేరే సబ్జెక్ట్‌పై మాట్లాడుతున్నారు.

శ్రీ ఏ. రేవంత్ రెడ్డి : మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించి షాద్‌నగర్, ఇతర ప్రాంతాలను సైబరాబాద్ కమీషనరేట్‌లోకి తీసుకొస్తామని అన్నారు. జిల్లాల పునర్విభజనకు సంబంధించి డ్రాఫ్ట్ నోటిఫికేషన్‌ను విడుదల చేయడం జరిగింది. ఏ జిల్లాలు, ఏ మండలాలు, ఏ డివిజన్‌లు ఎక్కడికిపెళ్తున్నాయో ఇంకా ఫైనల్‌కాలేదు. ప్రభుత్వం ఆర్డినెన్స్‌ను తీసుకొచ్చిన దాన్ని, బిల్లు కింద ఆమోదింప చేసుకోడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇంత హడావిడి అవసరం లేదని ప్రభుత్వానికి సూచిస్తున్నాను. జిల్లాల విషయం ఫైనల్ అయిన తరువాత, జిల్లాలపై చర్చ జరిగే సందర్భంలో ఏ ప్రాంతాలు సైబరాబాద్ కమీషనరేట్ కిందకి పెళ్తాయి, ఆ ప్రాంతాలకు ఎస్పీ ఎవరు అనే విషయాలపై చర్చించుకోవచ్చు. ఒక నియోజకవర్గానికి ఒక డీ.ఎస్.పి., ఆయన కింద ఒక సీఐ ఉండేటట్లుగా అదే విధంగా ఒక డీ.ఎస్.పి. ఒక ఎస్పీ కింద ఉండేటట్లు చూస్తే బాగుంటుంది. ముగ్గురు, నలుగురు కమీషనర్లతో, ముగ్గురు నలుగురు ఎస్పీలతో మాట్లాడాలంటే ఇబ్బందిగా ఉంటుంది. నా నియోజకవర్గంలో అయిదు మండలాలు ఉంటే, ఇద్దరు డీఎస్పీలు, ఇద్దరు సీఐలతో మాట్లాడవలసిన పరిస్థితి ఉంది. ప్రతి నియోజకవర్గంలో అటువంటి సమస్యలున్నాయి. జిల్లాల పునర్విభజనతోపాటు పోలీసు వ్యవస్థను కూడా పునర్విభజన చేసి, రెండింటిని సింక్రనైజ్‌చేస్తే బాగుంటుంది. రెవెన్యూ అదే విధంగా శాంతిభద్రతలకు సంబంధించిన అధికారులను కూర్చోబెట్టి ఒక నియోజకవర్గాన్ని ఒక రెవెన్యూ డివిజన్ కింద ఎలా పెడుతున్నారో అదే విధంగా ఒక నియోజకవర్గం ఒక డీఎస్పి పరిధిలోకి వచ్చే విధంగా సవరించుకుంటే బాగుంటుంది.

1.50 ప. దానివలన మీకు పరిపాలనా సౌలభ్యం ఉండటంతోబాటు ప్రజాప్రతినిధులకు కూడా ఒకే అధికారితో సంప్రదించి సమస్యలు పరిష్కరించుకోవడానికి గానీ సలహాలు, సూచనలు ఇవ్వడానికి గానీ అవకాశం ఉంటుంది. కాబట్టి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పోలీస్ కమీషనరేట్ బిల్లును సెలక్ట్ కమిటీకి పంపించి అక్కడ కూలంకషంగా చర్చించిన తరువాత జిల్లాల పునర్విభజన పూర్తయిన తరువాత ఈ బిల్లును ఆమోదిస్తే బాగుంటుందని ప్రభుత్వానికి సూచన చేస్తున్నాను.

శ్రీ కె. ప్రభాకర్ రెడ్డి (మునుగోడు): అధ్యక్షా, హోంశాఖామాత్యులు ప్రవేశపెట్టిన ఈ బిల్లు చాలా గొప్పది. కమీషనరేట్ అనేది ఒకే దగ్గర ఉండి మారుమూల ప్రాంతాలకు అందుబాటులో లేనటువంటి సందర్భంలో సైబరాబాదుకు సంబంధించి ఈస్ట్ కమీషనరేట్, వెస్ట్ కమీషనరేట్ అని ఏర్పాటు చేస్తున్నందుకు ఆ ప్రాంతానికి చెందిన ప్రజలంతా హర్షిస్తున్నారు. ఇది చాలా గొప్ప నిర్ణయం, ఇది ఎప్పుడో తీసుకోవలసిన నిర్ణయం. అమెండ్‌మెంట్ తీసుకరావడమంటే ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రజలు కోరుకుంటున్న విధంగా చర్యలు తీసుకుంటున్నందుకు ప్రభుత్వానికి ప్రజల తరఫున, మా తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మా చౌటుప్పల్ నియోజకవర్గాన్ని రాచకొండ కమీషనరేట్‌లో కలిపినందుకు మేం చాలా సంతోషిస్తున్నాము. రాచకొండ అనేది రాజులు పాలించిన ప్రాంతం కాబట్టి రాచకొండ పేరు చిరస్థాయిగా నిలిచే విధంగా రాచకొండ కమీషనరేట్‌ను ఏర్పాటు చేసినందుకు ఈ ప్రభుత్వానికి అదే విధంగా ఈ బిల్లును ప్రవేశపెట్టిన హోం శాఖామాత్యులకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి: అధ్యక్షా, ఈ బిల్లు ముఖ్యోద్దేశం అదనంగా కొన్ని ప్రాంతాలను కలుపుతూ పరిపాలనా సౌలభ్యం కోసం సైబరాబాద్ కమీషనరేట్‌ను రెండు లేదా అంతకంటే ఎక్కువ పోలీస్ కమీషనరేట్‌లు ఏర్పాటు చేయడం కోసం మాత్రమే సవరణ తీసుకరావడం జరిగింది. 2004 సంవత్సరంలో దాదాపు 14,445 కేసులు నమోదు కాగా 2016లో 30,895 కేసులు నమోదయ్యాయి. సైబరాబాదు పరిధిలో భారీగా జనాభా కూడా పెరిగింది. మన జనాభా 2004లో 26 లక్షలు ఉంటే 2016లో 60 లక్షలు అయ్యారు. పోలీస్ స్టేషన్‌లకు సంబంధించి 2004లో శాంతిభద్రల గురించి రెండు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లు ఒకటి మహిళా పోలీస్ స్టేషన్. 2016లో 44 శాంతిభద్రతల పోలీస్ స్టేషన్‌లు పెరిగితే 12 ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లు, 2 క్రైం స్టేషన్‌లు, 1 మహిళా పోలీస్ స్టేషన్. ఈ విధంగా 2016 వరకు పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పోలీస్ స్టేషన్‌ల సంఖ్యను పెంచుకుంటూ వచ్చారు. హైదరాబాదు నగరంలో క్రైం చేసినవారు గ్రామాలలో షెల్టర్ తీసుకుంటున్నారు. కాబట్టి కమీషనరేట్‌లు డివైడ్ చేయడంవల్ల కంట్రోల్‌చేసుకోవడానికి హైదరాబాదుకు చుట్టుపక్కల ఉన్న ప్రాంతాలలో సక్రమంగా పరిపాలన జరగడానికి, శాంతిభద్రతలను కాపాడాలనే ఉద్దేశంతోనే ఈ రెండు కమీషనరేట్లు

ఏర్పాటు చేయాలని నిర్ణయించాం, ఇంకా అవసరమైతే ఎక్కువ కమీషనరేట్లు ఏర్పాటు చేసుకునే సౌకర్యాన్ని ఈ బిల్లులో కల్పించడం జరిగింది. కాబట్టి సభ్యులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. రాష్ట్రంలోని జిల్లాల పునర్విభజన పూర్తయిన తరువాత పోలీస్ విభాగాన్ని జిల్లాలవారీగా అప్పుడు ఏర్పాటు చేస్తాము. ఈ కమీషనరేట్‌లు మాత్రం అందులో భాగంగానే ఉంటాయి కాబట్టి బిల్లుకు అభ్యంతరం తెలుపకుండా పాస్ చేయాల్సిందిగా సభ్యులందరినీ కోరుతున్నాను.

SRI NAINI NARSIMHA REDDY: Sir, I beg to move:

"That the Cyberabad (Metropolitan Area) Police (Amendment) Bill, 2016 be passed."

MR. SPEAKER: The question is:

"That the Cyberabad (Metropolitan Area) Police (Amendment) Bill, 2016 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

### 3. 2016, తెలంగాణ ధార్మిక మరియు హిందూ మత సంస్థల మరియు ధర్మాదాయముల (సవరణ) బిల్లు (ఆమోదించబడినది)

(3) The Telangana Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 2016:

SRI A. INDRA KARAN REDDY: Sir, I beg to move:

"That the Telangana Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 2016 be taken into consideration."

(Pause)

MR. SPEAKER: Motion moved. The question is:

"That the Telangana Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 2016 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

CLAUSES

MR. SPEAKER: The question is:

"That Clauses 2, 3 and Clause 1, Enacting Formula and Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 2, 3 and Clause 1, Enacting Formula and Title were added to the Bill.

శ్రీ టి. జీవన్‌రెడ్డి (జగిత్యాల): అధ్యక్షా, రాష్ట్రంలోని దేవాలయాల పాలక మండలి సభ్యుల సంఖ్యను, సంబంధించిన దేవాలయాల ఆదాయ పరిమితిని దృష్టిలో ఉంచుకొని పెంచే విధంగా ఈరోజు ప్రభుత్వం అమెండ్‌మెంట్ తీసుకరావడం జరిగింది. ఏదేని ఒక దేవాలయానికి కోటి రూపాయల ఆదాయం మించినప్పుడు ప్రభుత్వం తొమ్మిది మంది సభ్యులతో కూడిన ఒక ట్రస్ట్ బోర్డును ఏర్పాటు చేయాల్సి ఉన్నప్పటికీ అది చేయడం లేదు. రూ.25 లక్షల నుంచి రూ.కోటి ఆదాయం ఉన్న దేవాలయాలకు తొమ్మిది మంది సభ్యులే ఉన్నారు. రూ.కోటికి పైన ఆదాయం ఉన్న వాటికి కూడా తొమ్మిది మంది సభ్యులే ఉన్నారు. రూ.25 లక్షల నుంచి రూ.కోటి వరకు ఆదాయం ఉన్న దేవాలయాల సభ్యుల సంఖ్యను 9 నుంచి 14కు పెంచారు. కోటి రూపాయలకంటే ఎక్కువ ఆదాయం ఉన్న దేవాలయాల పాలక మండలి సభ్యుల సంఖ్యను మాత్రం పెంచడం లేదు. ఇది ప్రభుత్వం ఆలోచించే నిర్ణయం తీసుకున్నదా లేదంటే ఎక్కడైనా పొరపాటు జరిగిందా అని అడుగుతున్నాను. ఒకవేళ నిజంగా కావాలనే ట్రస్టీల సంఖ్యను పెంచకుంటే ఎందుకు పెంచడం లేదు? దానికేమైనా ప్రత్యేక కారణాలున్నాయా అని అడుగుతున్నాను.

రెండవది సాధారణంగా దేవాలయాలకు, మార్కెట్ కమిటీలకు పాలక మండలి సభ్యుల ఎంపికకు సంబంధించి రాజకీయ నిరుద్యోగాన్ని రూపుమాపడానికి అవకాశాలు కల్పించడం కోసం ఉపయోగించుకోవడం జరుగుతుంది. పాలక మండలి నియామకం చేసేటప్పుడు కేవలం రాజకీయ నిరుద్యోగాన్ని రూపుమాపడానికి అవకాశాలు కల్పించడం కోసం కాకుండా నిజంగానే దేవాలయాల మీద భక్తి ఉండి, దేవాలయాల పురోగతి గురించి పాటుపడే వారి గురించి కూడా ఆలోచన చేయాలి.

గౌరవ మార్కెటింగ్ శాఖామాత్యులు హరీష్‌రావు గారు గత సమావేశంలో మార్కెటింగ్ శాఖకు సంబంధించిన పాలక మండలి సభ్యుల సంఖ్యను పెంచినప్పుడు అందులో బలహీన వర్గాలకు చెందిన వారికి ప్రత్యేకంగా అవకాశం కల్పించి సభ్యుల సంఖ్యను బట్టి అది ఎస్.సి, ఎస్.టి, బి.సి మరియు మహిళలు ఎవరైనప్పటికీ గౌరవ ముఖ్యమంత్రిగారు ఇంటర్‌వీన్ అయిపోయి పాలకమండలి ఛైర్మన్‌ల పదవులకు సంబంధించి 33 శాతం రిజర్వేషన్‌లు కల్పించడం

జరుగుతుందని వారు సభలో పేర్కొని ఆ విధంగా బిల్లును అమలులోకి తీసుకురావడం జరిగింది.

2.00 మ. మార్కెటింగ్ శాఖలో మార్కెట్ కమిటి ఛైర్మన్ పదవుల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించే విధంగా, అదే విధంగా పెంచిన సభ్యుల సంఖ్యలో కూడా దళితులకు మరియు బలహీన వర్గాల వారికి మాత్రమే అవకాశం కల్పించేలా ఈ చట్టంలో ప్రతిపాదన చేస్తే బాగుంటుంది. ఆ విధంగా చేయనట్లైతే సమాజంలో దళితుల మరియు బలహీన వర్గాల స్థానం ఏముంటుందో తెలియని పరిస్థితి కనబడుతోంది. రాజకీయంగా పార్టీ మార్పులను ఏవిధంగా ప్రోత్సహిస్తున్నారనే విషయం మీకు తెలియంది కాదు. శాసనసభలోనే శాసనసభ్యులను పార్టీ మార్పులను ప్రోత్సహించే విధంగా ఈ రోజు చర్యలు చేపడుతుండగా, సుప్రీం కోర్టే స్వయంగా స్పీకర్ గారికి నోటీసు ఇచ్చింది. అధ్యక్షా, గౌరవ సభ్యులు పార్టీలు మారి మీ సమక్షంలో కండువాలు కప్పుకుంటున్నారు.....

(ట్రెజరీ బెంచీల నుంచి అంతరాయం)

శ్రీ టి. హరీశ్‌రావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు సబ్జెక్టుపై ఎంతసేపు మాట్లాడిన అభ్యంతరం లేదు. But this is not the way sir.

మిస్టర్ స్పీకర్ : జీవన్ రెడ్డి గారూ, సబ్జెక్టుకు సంబంధించిన సూచనలు చేయండి.

శ్రీ టి. హరీశ్‌రావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు జీవన్ రెడ్డి గారు రెండు అంశాల గురించి మాట్లాడారు. వారు మాట్లాడిన అంశాల్లో ఒక విషయాన్ని సరిచేసుకుంటే మంచిదని ఈ క్లారిఫికేషన్‌ను ఇస్తున్నాను. గత సమావేశాల్లో మార్కెటింగ్ శాఖ మంత్రి శ్రీ టి. హరీశ్ రావు గారు మార్కెట్ కమిటీల్లో సభ్యుల సంఖ్యను పెంచారని చెప్పారు. కానీ, ఆవిధంగా పెంచలేదు. రాజకీయ నిరుద్యోగుల కోసం గత కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువ మందికి అవకాశం కల్పించడానికి సభ్యుల సంఖ్యను పెంచితే మేము ఆ సభ్యుల సంఖ్యను తగ్గించడం జరిగిందని వారికి తెలియజేస్తున్నాను. దేవాలయాల విషయంలో భక్తి భావం కలిగిన వారికి, భగవంతునికి మరింత సేవ చేయాలనే దృక్పథం ఉన్న ఎక్కువ మందికి అవకాశం కల్పించాలనే సదుద్దేశంతో చేశామే కానీ మీలా రాజకీయ దురుద్దేశంతో, రాజకీయ నిరుద్యోగుల కోసం మార్చే అవకాశం కానీ, ఆలోచన కానీ మాకెంత మాత్రం లేదు.

(అంతరాయం)

శ్రీ టి. జీవన్ రెడ్డి: అధ్యక్షా, మంత్రి గారు సభ్యుల సంఖ్యను పెంచారనే ఉద్దేశంతో మాట్లాడాను. So, I am taking back my words. వాస్తవంగా మార్కెటింగ్ శాఖలో మీరు మహిళలకు రిజర్వేషన్ కల్పించారు. గౌరవ ముఖ్యమంత్రి గారు ఇంటర్వీన్ మహిళలకు ప్రాధాన్యత కల్పించే విధంగా 33 శాతం మహిళలకు రిజర్వేషన్ ఇస్తామని పేర్కొనడమే కాకుండా, దానికి అనుగుణంగా చట్టానికి కూడా మార్పు చేయడం జరిగింది. అదేవిధంగా పెంచిన సభ్యుల సంఖ్యలో దళితులకు, బలహీన వర్గాలకు దామాషా ఏవిధంగా ఉంటుందనే విషయాన్ని తెలియజేయాలని, వారికి కూడా అవకాశం కల్పించాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వం పై ఉన్నదని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ విషయంలో మార్పులు చేయాలని, దీనిని సెలెక్ట్ కమిటికి పంపించాలని కోరుతున్నాను. ఈ విషయంలో భేషజాలకు పోవాల్సిన అవసరం లేదు. ఈ సమయంలో ముఖ్యమంత్రి గారు సభలో ఉన్నట్లైతే వారే ఆ మార్పులకు అనుగుణంగా సవరణలు, సూచనలు చేసేవారు. ప్రస్తుతం గౌరవ ముఖ్యమంత్రి గారు సభలో లేనందున, ఒక సారి మనం ఈ బిల్లును ఆమోదించుకుంటే తరువాత మార్పులు చేసుకోవడం ఇబ్బందికరంగా ఉంటుంది.

కోటి రూపాయల కన్నా అధికంగా ఆదాయం ఉన్న దేవాలయాల సభ్యుల సంఖ్యను పెంచేవిధంగా ఈ చట్టంలో పొందుపరచలేదు. ప్రాధాన్యత కలిగిన అంశమైన మహిళ రిజర్వేషన్‌లను కూడా ఇందులో చేర్చితే బాగుంటుంది. దళితులకు మరియు బలహీన వర్గాల వారికి పెంచిన సభ్యుల సంఖ్యకు అనుగుణంగా వారి దామాషాను స్పెసిఫిక్ పేర్కొంటే బాగుంటుదని ఈ మూడు విషయాలను మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. గత రెండున్నర సంవత్సరాలుగా ఒక దేవాలయానికి కూడా కామన్ గుడ్ ఫండ్ కింద నిధులు ఇవ్వలేదు. కామన్ గుడ్ ఫండ్ నిధుల లేమి నెపంతో గత ప్రభుత్వ హయాంలో మంజూరు పొందిన దేవాలయాలు నిలిపి వేయడం జరిగింది. యాదాద్రి దేవాలయాన్ని మీరు అభివృద్ధి చేయడాన్ని మేము కాదనడం లేదు. గ్రామాల్లో సామాన్య ప్రజానీకానికి సంబంధించిన ఆంజనేయ స్వామి దేవాలయం, పెద్దమ్మ తల్లి దేవాలయం, పోచమ్మ గ్రామ దేవతల ఆలయాల నిర్మాణానికి గతంలో ప్రజలు ఇరవై వేల రూపాయలు చెల్లిస్తే మూడు లక్షలు వచ్చేవి. యాభై వేల రూపాయలు చెల్లిస్తే ఐదు లక్షలు ఇస్తామని మీరు చెప్పారు. కానీ, ఆ విధంగా ఏ ఒక్క దేవాలయానికి మంజూరు చేసిన దాఖలాలు లేవు. ప్రతి మండలానికి కనీసం 5 దేవాలయాలకైనా కామన్ గుడ్ ఫండ్‌ని మంజూరు చేసేలా చర్యలు చేపడితే బాగుంటుందని మనవి చేస్తున్నాను. నేను స్పెసిఫిక్‌గా లేవనెత్తిన ఉమెన్ రిజర్వేషన్ మరియు పాలక మండలిలో పెంచిన సభ్యుల సంఖ్యకు అనుగుణంగా దళితులకు మరియు బలహీన వర్గాలు ఏ విధమైన ధామాషాను పొందబోతున్నారనే విషయాన్ని తెలియజేయాలని కోరుకుంటున్నాను. అధ్యక్షా, నేనేమి తప్పుగా

మాట్లాడలేదు. వారు ఏవిధంగా పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నారనే విషయం కళ్లకు కట్టినట్టుగా కనబడుతోంది.

(ట్రెజరీ బెంచీల నుంచి అంతరాయం)

శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి: అధ్యక్షా, దేవాలయాల పాలక మండలి సభ్యుల సంఖ్య ప్రతిపాదన విషయంలో సభ్యులు జీవన్ రెడ్డి గారు చెప్పినట్లుగా కోటి రూపాయల కన్నా అధికంగా ఆదాయం ఉన్న దేవాలయాలకు 14 మంది సభ్యులు, ఇరవై అయిదు లక్షల నుండి కోటి రూపాయల ఆదాయం కలిగిన దేవాలయాలకు 14 మంది సభ్యులు, ఇరవై అయిదు లక్షల రూపాయల కన్నా తక్కువ ఆదాయం కలిగిన దేవాలయాలకు 7గురు సభ్యులు, రెండు లక్షల కంటే తక్కువ ఆదాయం కలిగిన దేవాలయాలకు 5గురు సభ్యులుగా సవరణను పొందు పరచడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి గారు గతంలో ఎన్నడూ లేని విధంగా దేవాలయాలకు బడ్జెట్‌లో 50 కోట్ల రూపాయాల కామన్ గుడ్ ఫండ్‌ని ఇవ్వడం జరిగింది. గోదావరి, కృష్ణా పుష్కరాలు, సమ్మక్క– సారలమ్మ జాతరలకు భక్తులు ధార్మికంగా అధికంగా వస్తున్నారు. యాదాద్రి, వేములవాడ దేవాలయం అభివృద్ధి బ్రహ్మాండంగా ఉంది. గత కాంగ్రెస్ ప్రభుత్వం వద్ద నిధులు లేకున్నప్పటికీ, వచ్చే 5 సంవత్సరాలకు సరిపోయే శాంక్షన్స్‌ను ఇచ్చారు. ఇప్పటికి కూడా అదే వ్యవస్థ నడుస్తోంది. మా గౌరవ సభ్యులు అడిగినప్పటికి వారికి బడ్జెట్‌ను ఇవ్వలేక పోతున్నాము.

(అంతరాయం)

గౌరవ ముఖ్యమంత్రి గారు ఇచ్చిన రూ.50 కోట్ల బడ్జెట్‌తో అన్ని దేవాలయాల పునరుద్ధరణకు ప్రయత్నం జరుగుతోంది. భవిష్యత్‌లో దేవాలయాల విషయంలో అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ విషయంలో గౌరవ సభ్యులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మనవి చేస్తున్నాను. మిగతా విషయాల్లో అన్ని రకాలుగా సమాధానం వచ్చినందున ఈ బిల్లుని ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

**2.10 మ.** SRI A. INDRAKARAN REDDY: Speaker Sir, I beg to move:

"That the Telangana Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 2016 be passed."

MR. SPEAKER: Motion moved. The question is:

"That the Telangana Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 2016 be passed."

(PAUSE)

The motion was carried and the Bill was passed.

MR. SPEAKER: Now, with the consent of the House, I adjourn the House sine die.

(Then the House adjourned at 2.09 p.m., ***sine die***)

**“Published under Rule 350 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad.”**